17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 19 ఏప్రిల్ 2024 | పేజీలు 8

# అభివృద్ధిలో..? భూమన గ్లోబల్ ప్రచారం

**తిరుపతి అభివృద్ధికి రాష్ట్రం ఒక్క రూపాయి తెచ్చారా.?**

**తాము అభివృద్ధి చేశామని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న భూమన : ఆరణి శ్రీనివాసులు ఆరోపణ**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**
తిరుపతి అభివృద్ధిపై భూమన కరుణాకర్ రెడ్డీ, అభినయ్ రెడ్డీలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. తిరుపతి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి అయినా తెచ్చారా.? అని ప్రశ్నించారు. నగరంలోని 13,14,15 డివిజన్లలో తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలతో టిడిపి క్లస్టర్ ఇన్ చార్జ్ శ్రీధర్ వర్మ ఆధ్వర్యంలోగురువారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మిగతా 2లో

## నామినేషన్‌కు భారీ ర్యాలీ ఎమ్మెల్యే వెంకటే గౌడ



వివరాలు 8లో

## ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా



వివరాలు 8లో

## ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**



మాట్లాడుతున్న కలెక్టం ప్రవీణ్‌కుమార్

**తిరుపతి, మేజర్‌న్యూస్**
సార్వత్రిక ఎన్నికలు -2024 ప్రక్రియలో నోటిఫికేషన్ నామినేషన్ దాఖలు అందజేత ప్రక్రియ గురువారం ప్రారంభమైనట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు

2లో..

# భూమునకు అడుగడుగునా జన నీరాజనం

**తలకిందులు తపస్సు చేసిన బాబు పవన్ ప్రభుత్వం కలనే**

**రాష్ట్రంలో జగనన్న సంక్షేమంతోనే ప్రజలు ఆనందం**

**ఎన్నికల ప్రచారంలో అభినయ్ ను ఆశీర్వదించండి : ఎమ్మెల్యే భూమన పిలుపు**



భూమన కరుణాకర్ రెడ్డికి పూలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**
చంద్రబాబు పవన్ కళ్యాణ్ తల కిందుల త పస్సు చేసిన రాష్ట్రంలో అధికారంలోకి రాలే రని, వారి కళ.. కలగాని మిగులుతుందని, జగనన్న సంక్షేమ పథకాలతో అందిస్తున్న జగ`నన్నను ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం 31వ డివిజన్ పరిధిలోని వైసిపి నాయకులు దుద్దేల బాబు, బొమ్మగుంట రవి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం ని ర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి హాజరై గడప గడ పకూ వెళ్లి కర పత్రాలు అందజేస్తూ, ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి భూమన అభినయ్ ను ఆ శీర్వదించాలని కోరారు.వైఎస్ జగన్ మో హన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుం దామని, జగనన్న అభివృద్ధి సంక్షేమ పథకాల ను రెట్టింపు స్థాయిలో అమలు చేస్తారని తె లిపారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఔదార్యంతోనే తిరుపతిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

2లో..

## ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల అధికారి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్**
చిత్తూరు జిల్లా లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలైన పుంగనూరు, నగరి, గంగాధర నెల్లూరు ఎస్.సి, చిత్తూరు, పూతలపట్టు ఎస్.సి, పలమనేరు కుప్పం అసెంబ్లీ నియోజక వర్గములకు ఎన్నిక జరుగుచున్నదని ఇందుకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ ను జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ విడుదల చేశారు.

2లో..

## సమస్యలవలయంలో వాకాడు గురుకులం

**మూడు డార్మెంటరీలతో విద్యార్థుల ఇక్కట్లు**

వివరాలు 4 లో

## ఎన్నికల నియమాలు పాటించండి ఎన్నికల అధికారి అదితి సింగ్



వివరాలు 4 లో

## సత్యవేడులో మొదటి రెండు నామినేషన్లు దాఖలు



వివరాలు 8 లో

## తెలుగుదేశం నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నామినేషన్




వివరాలు 4లో

నామినేషన్ దాఖలు చేస్తున్న బొజ్జల సుధీర్ రెడ్డి

## నగరిలో గాలి భాను ప్రకాష్ నామినేషన్




వివరాలు 4లో

నామినేషన్ దాఖలు చేస్తున్న గాలి భానుప్రకాష్

## తిరుపతిలో నామినేషన్ దాఖలు చేసిన భూమన అభినయ్



వివరాలు 4 లో

నామినేషన్ దాఖలు చేస్తున్న భూమన అభినయ్

## నామినేషన్ తో ఎన్నికల సమరానికి సిద్ధమైన సంజీవయ్య



వివరాలు 2 లో

నామినేషన్ దాఖలు చేస్తున్న సంజీవయ్య



## భూమునకు అడుగడుగునా జన నీరాజనం

పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, మరింత రెట్టింపుతో అభివృద్ధి జరగాలంటే భూమన అభినయ్ ని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున భూమన కరుణాకర రెడ్డిని స్వాగతించారు. గడప గడపలో పూలు జల్లుతూ, వీధి వీధిలో గజ మాలలతో సత్కరించారు. అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో మేయర్ శిరీష కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, ఎం శేఖర్ రెడ్డి ఆరణి సంధ్య, ఆదిలక్ష్మి, దూది కుమారి, కల్పనా, కో ఆప్షన్ సభ్యుడు మట్లి వెంకట్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, దేవదానం, మల్లం రవిచంద్రా రెడ్డి, కట్టా గోపీ యాదవ్, యాదవ్, కొల్లి రఘురామి రెడ్డి, దూది శివా రాయల్, తాళ్లూరి ప్రసాద్, తొండమనాటి వెంకటేష్ రెడ్డి, లల్లీ వెంకటేష్, ఊటుగుంట మోహన్, మణ్యం మునిరెడ్డి, సత్యా, పునీత, పుష్ప యాదవ్, ఆర్వీ మగీ మొదలియార్, కేఎమ్ కిరణ్, ఇమ్రాన్ సాహెబ్, తిమ్మారెడ్డి, దాము, కొత్తపల్లి దామోదర్, కృష్ణమూర్తి, పుష్పలత యాదవ్, కృష్ణమూర్తి, లోక, చెంగల్ రాయలు, రోశయ్య, పెరుగు బాబు యాదవ్, బచ్చు పెరుమాళ్, గణేష్ రాయల్, యాదవ కృష్ణ, బొగ్గుల వెంకటేష్, చిరంజీవి, చైతన్య, అబ్బు, కుసుమ, మదు సూధన్ నాయుడు, కంకణాల రమేష్ నాయుడు, షర్మిల, విజయా రాయల్, గల్లా కవితా రాయల్, విజయలక్ష్మి రాయల్, మస్తానమ్మ, శ్యామల, మాధవ నాయుడు, శాంతా రెడ్డి, శారదమ్మ, రాచవేటి రామ్మూర్తి, స్టోర్ మురళి, అరుణ్ కుమార్, విజయ శాంతి, రాజేశ్వరి, దువ్వూరు చంద్ర శేఖర్ రెడ్డి, తిమ్మారెడ్డి, మనోహర్ రెడ్డి, పవన్, ఎన్ వీ సురేష్ రాయల్, పాల్గొన్నారు.

## నామినేషన్ తో ఎన్నికల సమరానికి సిద్ధమైన సంజీవయ్య

**నాయుడుపేట (మేజర్ న్యూస్)**:రానున్న సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన తొలి రోజే సూళ్లూరుపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య నామినేషన్ వేశారు. గత రెండు పర్యాయాలు సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యునిగా రాష్ట్రస్థాయిలోనే అత్యధిక మెజార్టీతో ఎన్నికైన కిలివేటి సంజీవయ్య ముచ్చటగా మూడవసారి తన నామినేషన్ వేసి హ్యాట్రిక్ విజయానికి సిద్ధమయ్యారని అభిమానులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన గురువారం స్థానిక విజయ గణపతి ఆలయంలో పూజలను నిర్వహించి వేలాదిగా మద్దతుగా చేరుకున్న నాయకులు కార్యకర్తలతో కలిసి నాయుడుపేట పురవీధులలో ప్రచారం నిర్వహించుకుంటూ కిలివేటి సంజీవయ్య ముందుకు సాగారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రానున్న ఎన్నికలలో కూడా కిలివేటి సంజీవయ్య అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం అనే విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. అభిమాన జన సందోహంతో ముందుకు సాగిన కిలివేటి సంజీవయ్య ప్రచార కార్యక్రమం సూళ్లూరుపేట పట్టణానికి చేరుకుని సూళ్లూరుపేట పట్టణ ప్రవీదులలో కూడా అట్టహాసంగా ప్రచారం నిర్వహించుకుంటూ స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో నాయకులతో కలిసి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కిలివేటి సంజీవయ్యతో పాటు ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా .సుధాకర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కామిరెడ్డి రాజారెడ్డి, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక మాజీ ఎన్ డి సి సి బి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, తిరుపతి జిల్లా జెసిఎస్ కన్వీనర్ ఒట్టూరు కిషోర్ యాదవ్, వైఎస్ఆర్సిపి నాయుడుపేట మండల అధ్యక్షుడు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, షేక్ షబ్బీర్ షేక్ జరీనా, ధారా రవి భావన్, పాలేటి నాగార్జున, చదలవాడ కుమార్ మొదలగు కౌన్సిలర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో భూమన గ్లోబల్ ప్రచారం

ఆరణికి ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికి గజమాలతో సత్కరించి పూల వర్షం కురిపించారు. డప్పుల మోతతో బాణాసంచా పేల్చి జననీరాజనం పలికారు. పవన్ కళ్యాణ్ ఆలోచనా ధోరణి, చంద్రబాబు నాయుడు అనుభవం, ప్రధానమంత్రి మోది అభివృద్ధి మంత్రం చూసి ఎమ్మెల్యేగా జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాసుకు ఓటు వేయాలని, తిరుపతి పార్లమెంట్ కు బిజేపి ఎన్నికల గుర్తు అయిన కమలంపై ఓటు వేసి వరప్రసాద్ ను గెలిపించాలని ఆరణి కోరారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ తిరుపతిని తాము తప్ప ఎవరూ అభివృద్ధి చేయలేదన్నట్లు భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలు చెప్పుకోవడం ప్రజలను తప్పు దోవను పట్టించడం తప్ప మరొకటి కాదని ఆయన విమర్శించారు. ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో స్మార్ట్ సిటీ పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 270 కోట్లు మినహా ఒక్క రూపాయి తెచ్చి పలానా అభివృద్ధి చేశాము అని తండ్రి కొడుకులు చెప్ప గలరా అంటూ ఆయన ప్రశ్నించారు. ఈ నిధులను కూడా ప్రభుత్వ ఖాతాకు మళ్లించి విమర్శలు రాగానే విడుదల చేసింది నిజం కాదా అనిదే చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరుపతి అభివృద్ధి కోసం 183 కోట్లు విడుదల చేస్తున్నట్లు జీఓ నెంబర్ 253 ఇచ్చి ఒక్క రూపాయి కూడా విడుదల చెయ్యలేదని ఆయన విమర్శించారు. తండ్రి...కొడుకులు కేవలం కార్పొరేషన్ కు ప్రజలు కట్టిన పన్నులతో టెండర్స్ పిలిచి కమిషన్ మాత్రం దండుకున్నారని ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు నెల నెలా ఇచ్చే జీతాలను సక్రమంగా ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. జీతాలు ఇవ్వలేని అబ్బా కొడుకులు అభివృద్ధిపై మాట్లాడే హక్కు లేదని ఆయన మండిపడ్డారు. ఈ ప్రచారంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఊక విజయ్ కుమార్, పులిగోరు మురళీ కృష్ణారెడ్డి, ఆర్సీ మునికృష్ణ, వట్టికుంట శంకర్ నారాయణ దంపూరి భాస్కర్ యాదవ్, కృష్ణ యాదవ్, కరాటే చంద్ర, మహేష్ యాదవ్, మునిరామయ్య, సుబ్బు యాదవ్, పాటకం వెంకటేష్, బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, పొనగంటి భాస్కర్, అజయ్ కుమార్, వరప్రసాద్, డాక్టర్ పెనుబాల చంద్రశేఖర్, డాక్టర్ నరేష్, మల్ల కుప్పం శేఖర్, నాదముని, తేజ, బాల భాస్కర్ లు, జనసేన జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, పొలకల మల్లిఖార్జున్, కిరణ్ రాయల్, రాజారెడ్డి, కొండ రాజయ్య, హేమంత్, ఆకేపాటి సుభాషిణి, హిమగిరి, కృష్ణయ్య, టిడిపి కి చెందిన 13వ వార్డు ప్రెసిడెంట్ సుబ్బయ్య, యూనిట్ ఇన్చార్జ సుబ్రమణ్యం,14వార్డ్ అధ్యక్షులు రాము, యూనిట్ ఇన్చార్జ భారతమ్మ, 14వ వార్డ్ అధ్యక్షులు శ్రీహరి రావు, వార్డు అధ్యక్షులు రవి లు పాల్గొన్నారు.

## థామస్ సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక

**వెదురుకుప్పం, మేజర్న్యూస్**:గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం కనికాపురం గ్రామంలో పలువురు టిడిపి అభ్యర్థి థామస్ ఆధ్వర్యంలో గురువారం చేరారు. కనికాపురం గ్రామానికి చెందిన నారాయణ రెడ్డి కుమారుడు మేఘనాథ్ రెడ్డి సుమారు 60 కుటుంబాలు పైగా టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. థామస్ సమక్షంలో టిడిపి పార్టీ కండువాలు కప్పుకొని థామస్ విజయానికి పాటుపడతామని హామీ ఇచ్చారు. ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురు సాల కిషన్ చంద్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి, పాల్గొన్నారు.



## ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి కృష్ణ కాంత్ పటేల్ తో కలిసి పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా నామినేషన్ల పర్వం ఈరోజు నుంచి మొదలైందని ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన పబ్లిక్ నోటీస్ ఫారం - 1 ను జారీ చేశారు. నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని నియోజకవర్గాల ఆర్వోలు ఏర్పాట్లను పూర్తి చేసి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్లమెంటు స్థానాలకు పోటి చేసే అభ్యర్థులు కలెక్టరేట్ నందు, అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల ప్రధాన కేంద్రాల్లో నామినేషన్లను దాఖలు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్లను దాఖలు చేయవచ్చని తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థితో పాటు మరో నలుగురిని మాత్రమే ఆర్ఓ కార్యాలయం వరకు అనుమతి ఇస్తారని, మిగిలిన వారిని 100 మీటర్ల అవతల నిలిపివేస్తారని అన్నారు. అభ్యర్థితో మొత్తం మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులు పార్లమెంటుకు రూ.25,000, ఎస్సీ అభ్యర్థి అయితే రూ.12,500, అసెంబ్లీకి రూ.10,000 , ఎస్సీ అభ్యర్థి అయితే రూ.5000 ధరావతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన నియమ నిబంధనల మేరకు నామినేషన్లను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని, ప్రభుత్వ సెలవు దినములలో నామినేషన్ల స్వీకరణ ఉండదని తెలిపారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్లను 26వ తేదీ స్కృటీని జరుగుతుందని, 29వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణకు సమయం ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియ అనంతరం అభ్యర్థుల జాబితా డిక్లేర్ చేసి సి.ఈ.ఓ కార్యాలయానికి అప్రూవల్ కొరకు పంపడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయాల్సి ఉంటుందని, ఈ నామినేషన్ ల ప్రక్రియను పూర్తిగా రికార్డు చేసేందుకు నామినేషన్లను స్వీకరించే గదిలో, అభ్యర్థులు ప్రవేశించే ద్వారాల వద్దా సిసి కెమేరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మోడల్ కోడ్ అమల్లో భాగంగా అభ్యర్థుల ఊరేగింపులను, నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమాలను సైతం వీడియో రికార్డింగ్ చేస్తారన్నారు. అభ్యర్థులు నామినేషన్ దరఖాస్తు చేసినప్పటి నుండి వారు చేసే ఖర్చును వారి వ్యక్తిగత ఖాతాకు నమోదు చేయడం జరుగుతుందని, పత్రికల్లో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ వార్తలను సైతం అభ్యర్థి ఖాతాలో లెక్కించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ తేదీ కి 48 గం. ముందు ప్రింట్ మీడియాలో ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలిపారు. ప్రింట్ మీడియా లో ప్రకటనలను పబ్లిషర్ పేరు చిరునామా వివరాలు ఉండాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, కేబుల్ టివి నందు ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలిపారు.పోటీలో ఉన్న అభ్యర్థులు తమపై క్రిమినల్ కేసులు పెండింగ్లో ఉన్నట్లయితే లేదా అభ్యర్థి దోషిగా నిర్ధారించబడిన కేసుల గురించి డిక్లరేషన్ను ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 18 నుండి 22 వరకు గడువు ఉందని వీరికి ఫెసిలిటేషన్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. దీనిపై ప్రత్యేకంగా పత్రిక ప్రకటన ఇస్తామని తెలిపారు. పోలింగ్ కు హాజరయ్యే ఓటర్లకు పోలింగ్ కేంద్రాల్లో పీడబ్ల్యూడి ఓటర్లకు, వృద్ధులకు వీల్ చైర్, త్రాగునీరు, షామియాన, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జిల్లా స మాచార,పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య,పాల్గొన్నారు .

## ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల అధికారి

గురువారం నగరంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 18వ తేది నుంచి స్వీకరణ ప్రారంభించి, ఏప్రిల్ 25 ముగింపు గడువుగా పేర్కొన్నారు. నామినేషన్లు స్క్రూటిని 26వ తేదీ, నామినేషన్ల ఉప సంహరణ చివరి తేది ఏప్రిల్ 29 వ తేదీగా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ తేదీ మే 13వ తేదీ నిర్వహించి, ఓట్ల లెక్కింపు జూన్ నెల 4వ తేది నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందుకు సంబంధించి చిత్తూరు ఎస్.సి పార్లమెంటు నియోజకవర్గం ఆర్ ఓ - ఎస్.షణ్మోహన్, జిల్లా కలెక్టర్, చిత్తూరు జిల్లా కలెక్టర్ ఛాంబర్, చిత్తూరు కలెక్టర్ కార్యాలయం,పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ఓవై. మధుసుధన రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కె ఆర్ ఆర్ సి, చిత్తూరు తహశీల్దార్ కార్యాలయం, పుంగ నూరు. నగరి అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ఓ కె. వెంకటరెడ్డి, ఆర్ డి ఓ, నగరి తహశీల్దార్ కార్యాలయం, నగరి.గంగాధర నెల్లూరు ఎస్.సి అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ఓ సి.వెంకట శివ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఐఓసిఎల్, చిత్తూరు తహశీల్దార్ కార్యాలయం, గంగాధర నెల్లూరు, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ఓ పులి శ్రీనివాసులు, ఐ.ఏ.ఎస్., జాయింట్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్, కలెక్టర్ కార్యాలయం, చిత్తూరు, పూతలపట్టు ఎస్.సి అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ఓ జి.చిన్నయ్య, ఆర్డిఓ, చిత్తూరు తహశీల్దార్ కార్యాలయం, పూతలపట్టు.పలమనేరు అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ఓ ఎన్. మనోజ్ రెడ్డి, ఆర్డిఓ, పలమనేరు రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ ఛాంబర్, ఆర్డిఓ కార్యాలయం, పలమనేరు. కుప్పం అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ఓ జి.శ్రీనివాసులు, ఆర్డిఓ, కుప్పం తహశీల్దార్ కార్యాలయం,వై. యస్. ఆర్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, కుప్పం, నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి లోక్ సభ అభ్యర్థి రూ.25 వేలు, శాసనసభ అభ్యర్థి రూ. 10 వేలు ధరావత్తు చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఇందులో యాభై శాతం చెల్లిస్తే సరిపోతుంది.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలి,నామినేషన్ పత్రాల దాఖలు ప్రక్రియతో పాటు అభ్యర్థుల ఊరేగింపులు సైతం సీసీ కెమెరాల ద్వారా రికార్డు చేయబడుతుందన్నారు.అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నామినేషన్ దాఖలుకు అభ్యర్థులు 13 రకాల ధృవ పత్రాలు తీసుకురావాలని,లోకసభ స్థానానికి పోటీచేసే అభ్యర్థులు ఫాం- 2ఎ. శాసనసభ అభ్యర్థి ఫాం-2బి లో దరఖాస్తు చేయాలి,నిర్ణీత తేదీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ పత్రాలు స్వీకరిస్తారన్నారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో నామినేషన్ పత్రాలు స్వీకరించం చని,అభ్యర్థులు గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చని ఆయా పత్రాలను సంబంధిత రిటర్నింగ్ అధి కారి (ఆర్వో)కి, ఏఆర్వోకి మాత్రమే ఇవ్వాలని, అభ్యర్థి తన నామినేషన్ పత్రాలు నేరుగా కానీ తన ప్రతిపాదకుడు ద్వారా కానీ సమర్పించవచ్చు,నామినేషన్ పత్రాలతో పాటు కొత్త బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వాలని, రెండు కంటే ఎక్కువ స్థానాల్లో నామినేషన్లు వేయడం కుదందన్నారు,నామినేషన్ దాఖలు సమయంలో 100 మీటర్ల పరిధిలో గరిష్టంగా మూడు వాహనాలకే అనుమతి స్తాంన్నారు. అభ్యర్థి సహా అయిదుగురినే ఆర్వో కార్యాలయంలోకి అనుమతిస్తారన్నారు. అన్ని నియోజకవర్గాల్లో హెల్ప్ డెస్కు అందుబాటులో ఉంటాయాన్నారు.సువిధ యాప్ ద్వారా నామినేషన్ దాఖలు చేసినా వాటి పత్రాలను ఆర్వోకి భౌతికంగా ఇవ్వాలి, ఫారం-26 ద్వారా అఫిడవిట్ సమర్పించాలి. దాని స్టాంప్ పేపర్ విలువ రూ.100 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలని. ఈ-స్టాంప్ కూడా వినియోగించవచ్చునని అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన నాటి నుంచి అతని వ్యయాన్ని లెక్కిస్తారన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ ఓ శ్రీనివాసులు, డిఆర్ఓ పుల్లయ్య పాల్గొన్నారు.

## ఎన్నికల నియమ నిబంధనలు మేరకే ఖర్చు పెట్టాలి

- ప్రతి రూపాయికి లెక్క చూపాలి
- తిరుపతి, సత్యవేడు, శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గాల అభ్యర్థుల ఎక్స్పెండిచర్ పర్యవేక్షణ అధికారులతో 18సిటీఆర్05
- సమీక్షించిన ఎన్నికల కమిషన్ నుండి కేటాయించబడిన వ్యయ పరిశీలకులు వి.జి. శేషాద్రి

తిరుపతి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికల బరిలో పాల్గొనే అభ్యర్థుల ఎన్నికల వ్యయాలను సంబంధిత అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ అకౌంటింగ్ టీం లు సక్రమంగా రికార్డు నిర్వహణ చేయాలని ఎన్నికల కమిషన్ నుండి కేటాయించబడిన వ్యయ పరిశీలకులు వి.జీ శేషాద్రి పేర్కొన్నారు.గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు తిరుపతి, సత్యవేడు, శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గాలకు ఎన్నికల కమిషన్ నుండి కేటాయించబడిన వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికల బరిలో పాల్గొనే అభ్యర్థుల ఎన్నికల వ్యయాలను సంబంధిత అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, అకౌంటింగ్ టీం లు సక్రమంగా రికార్డు నిర్వహించాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా తాను పర్యటించి రికార్డులను పరిశీలిస్తానని వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ ఆఫీసర్ చరణ్ రుద్రరాజు ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి నేటి వరకు ఎక్స్పెండిచర్ మరియు అకౌంటింగ్ టీములు చేపట్టిన కార్యక్రమాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో తిరుపతి, చంద్రగిరి, సత్యవేడు, శ్రీకాళహస్తి నియోజకవర్గ అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, అకౌంటింగ్ టీములు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి థామస్ విస్తృత ప్రచారం



వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ వెదురుకుప్పం మండలంలో నిజక్కిదన సచివాలయం పరిధిలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం జక్కిదన గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. జక్కదన గ్రామంలో ఇంటి ంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని టిడిపి అభ్యర్థి థామస్ తో పాటు అతని కుటుంబ సభ్యులు ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలో మహిళలు థామస్ కు హారతులు పట్టి స్వాగతం పలికారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాదరావు వారి బృందం,తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, కార్యదర్శి నరసింహ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి, శివరాం యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా సరస్వతీ పూజ

వెదురుకుప్పం, మేజర్ న్యూస్:మండలంలోని పాత గుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం వైభవంగా సరస్వతీ పూజను జరుపుకున్నారు. పాఠశాలలో వార్షికోత్సవం సందర్భంగా పూజలు చేశారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బాల సరస్వతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలు పాటించండి : ఎన్నికల అధికారి అదితి సింగ్



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:ఎన్నికల నియమ నిబందనలు పాటించి ఎన్నికలు సజావుగా సాగేందుకు అందరు సహ కరించాలని నియోజకవర్గం ఎన్నికల అధికారి, కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. తిరుపతి అర్బన్ తహసిల్దార్ కార్యలయంలో ఎన్నికల అధికారి కార్యాలయన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్నికల అధికారి మాట్లాడుతూ నేటి నుంచి నామినేషన్లు స్వీకరణ ప్రారంభించామని, ఈ నెల 25వ వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వ సెలవు దినాలు, ఆదివారం నామినేషన్ల స్వీకరణ వుండదన్నారు. 26వ తేది నామినేషన్ పత్రాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. 29వ తేది నామినేషన్లు ఉపసంహరణ వుంటుందన్నారు. ఎస్సీ, ఎస్టి అభ్యర్థులు 5 వేలు, ఇతరులు 10 వేల రూ పాయలు నామినేషన్ వేసేటప్పుడు చెల్లించాల్సి వుం టుందన్నారు. మే 13వ తేది ఉదయం 7 గంటల నుండి సా యంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన నియమ నిబందనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. నామినేషన్లు స్వీకరించేందుకు తిరుపతి అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసామని తెలిపారు. నామినేషన్లు సమర్పించేందుకు అభ్యర్థితో పాటు నలుగురు వచ్చేందుకు మాత్రమే అవకాశం వుందన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు.

## పెద్దపంజాణి ఎస్సై పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:పెద్దపంజాణి ఎస్సై పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పెద్దపంజాణి మండలం ముత్తుకూరు గ్రామస్తులు గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. మండలం ముత్తుకూరు గ్రామానికి చెందిన మొగిలప్ప మదనపల్లి సబ్ జైల్ లో జ్యుడీషియల్ రిమాండ్ లో ఉండి మృతి చెందాడు. పెద్దపంజాణి మండలం, ముత్తుకూరు హరిజన వాడకు చెందిన మొగిలప్ప మద్యం అమ్ముతున్నాడని అనుమానించి తీవ్రంగా కొట్టి, అక్రమంగా కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన పెద్దపంజాణి మండలం సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం ముత్తుకూరు గ్రామస్తులు నిరసన చేపట్టారు. మృతుడు మొగిలప్ప కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు.మొగిలప్ప కుటుంబానికి న్యాయం చేయని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత న్యాయ పోరాటం చేసి మృతుని కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలియ జేశారు. పెద్దపంజాణి మండల మాల మహానాడు అధ్యక్షుడు మంజునాథ్, బయ్యప్ప, రెడ్డెప్ప,మాధవ, హరిబాబు మరియు ి గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజ్ఞానగిరి సుబ్రహ్మణ్యస్వామి అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం విజ్ఞానగిరిపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం అభివృద్ధి పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించి పనులను ఆడికృతిక బ్రహ్మోత్సవానికి పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సూచనలు చేశారు, ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణానిలో నడిబొడ్డులో ఏర్పాటైన విజ్ఞానగిరి కొండపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు ఇంకా వేగవంతం చేయండి. స్లాబ్ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వచ్చే ఆడికృతిక బ్రహ్మోత్సవానికి ఈ యొక్క అభివృద్ధి పనులను పూర్తి చేసుకుంటుందని తెలియజే శారు. సుమారు మూడు కోట్ల రూపాయలుతో ప్లాట్ ఫారం, దానిపైన మండపము పనులు కాంట్రాక్టర్ అత్యంత వేగవంతంగా పనులు చేస్తున్నారు. ఇంకా మరింత వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ తెలియజేశారు. పనులలో నాణ్యత పరిమాణాలు ఎక్కడ కూడా రాజీ పడకుండా పనులను చేస్తున్నారని తెలియజేశారు. కాంట్రాక్టు అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ మరియు కాంట్రాక్టర్ గుమ్మడి బాలకృష్ణయ్య పాల్గొన్నారు.

## కుప్పం కొత్తపేటలో టీడిపి ఎన్నికల ప్రచార హెూరు

కుప్పం, మేజర్ న్యూస్:కుప్పం పట్టణంలోని కొత్తపేటలో స్థానిక టిడిపి ఇంఛార్జి ముఖేష్ (అప్పు) ఆధ్వర్యంలో టీడిపి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ టీడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, కుమ్మర సాధికార కమిటీ చిత్తూరు జిల్లా కన్వీనర్ ఉదయ్ కుమార్ ల తోపాటు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వారు గతంలో టీడిపి అధికారంలో ఉన్న సందర్భంగా కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రజల సంక్షేమానికి బాబు చేసిన కృషిని గుర్తు చేశారు. అలాగే భవిష్యత్తులో బాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. అలాగే మే 13 వ తేదీ జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



స్థానిక క్లస్టర్ ఇంఛార్జి సత్యేంద్ర శేఖర్, రాష్ట్ర నాయకులు గోపీనాథ్, స్థానిక బూత్ కన్వినియర్లీ కృష్ణన్, మణి, అన్సర్ భాష, అంజి, స్థానిక నాయకులు కృష్ణ, వాసు, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ సిబ్బందికి ఎలక్ట్రాల్ పంపిణీ



తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్...ఎర్రచందనం పరిరక్షణ కు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ లో పాల్గొనే సిబ్బందికి ఎలక్ట్రోల్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. రోజురోజుకీ బగ్గుమంటున్న ఎండల దాటికి టాస్క్ ఫోర్సు సిబ్బంది డ్రీహైడ్రేషన్ కు గురి కాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం టాస్క్ ఫోర్సు కార్యాలయంలో టాస్క్ ఫోర్స్ సిబ్బందికి ఎలక్ట్రోల్ ప్యాకెట్లు అందజేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఆపరేషన్ సిబ్బంది యధావిధిగా తమ విధులను నిర్వహిస్తున్నారు. దీంతో సిబ్బంది ఎండల బారిన పడి అనారోగ్యానికి గురి కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన ఆరోగ్య జాగ్రత్తలు పాటించేందుకు సహకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇదే విధంగా రైల్వే కోడూరు, సానిపాయ, కడప సబ్ కంట్రోల్ కేంద్రాల ఆపరేషన్ టీమ్ లోని వంద మందికి పైగా సిబ్బందికి ఎలక్ట్రాల్ ప్యాకెట్లు అందజేసినట్లు తెలిపారు. వ్యూహాత్మక ప్రాంతాల్లో నిఘా తీవ్రం చేశామని చెప్పారు. సిబ్బంది వడదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చెంచుబాబు, ఆపరేషన్స్ ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి, సిఐ శ్రీనివాసులు, ఆర్ ఎస్ ఐలు పాల్గొన్నారు.

## మొరవ మహాభారతం ఉత్సవాలు ప్రారంభం



వెదురుకుప్పం, మేజర్ న్యూస్: వెదురుకుప్పం మండలం తిరుమలయ్యపల్లి పంచాయతీ మొరవా లో ఉన్న శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో గురువారం ధ్వజారోహణంతో మహాభారతం ఉత్సవాలు ప్రారంభమైనట్లు కార్యనిర్వహకులు తెలిపారు. ధ్వజారోహణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగిందని, మహాభారతం ఉత్సవాలు దాదాపు 15 రోజులు జరగనున్నట్లు తెలిపారు. పగలు హరికథా కాలక్షేపం, రాత్రులందు వీధి నాటకాలతో ప్రజలను అలరింపజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు

## గంగమ్మ దీవెనలతో వైసిపి ప్రచారం



వెదురుకుప్పం, మేజర్ న్యూస్: మండలంలోని జక్కిదన గ్రామంలో జీడీ నెల్లూరు వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మి గెలుపు కోసం గురువారం గంగమ్మకు పూజలు చేసి ప్రచారాన్ని నిర్వహించారు. జక్కి దొన సచివాలయం పరిధిలో కృపా లక్ష్మి గెలుపు కోసం స్థానిక నాయకులు విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు గురించి ప్రజలకు విపులంగా వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్ర మంలో జీడీ నెల్లూరు బూత్ కమిటీ కన్వీనర్ బోడి రెడ్డి నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు

## లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ 23- తిరుపతి పార్లమెంట్ ఎస్సీ అభ్యర్థిగా విజయ్ కుమార్

రిటర్నింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ కు నామినేషన్ దాఖలు



తిరుపతి మేజర్ న్యూస్ : ఏపీలో 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరఫున 23- తిరుపతి పార్లమెంట్ ఎస్సీ అభ్యర్థిగా విజయ్ కుమార్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా 23- తిరుపతి పార్లమెంటు(యస్ సి) రిటర్నింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ కి స్థానిక తిరుపతి కలెక్టర్ ఛాంబర్ నందు నా మినేషన్ పత్రాలు అందజేశారు.

# తెలుగుదేశం నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నామినేషన్





**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుదీర్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు, నామినేషన్ కార్యక్రమం ముందు భారీ ఊరేగింపు కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి తిరుపతి బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు, బిజెపి నేత కోలా ఆనంద్ సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు, శ్రీకాళహస్తి పట్టణంలో పండుగ వాతావరణంలో బొజ్జల నామినేషన్ కనివిని ఎరుగని రీతిలో ర్యాలీ జరిగింది, బొజ్జల నామినేషన్ ప్రక్రియ ఊరందూరు నుంచి మొదలైన నామినేషన్ ర్యాలీ నాలుగు వీధులు, శ్రీకాళహస్తి ఆర్డిఓ ఆఫీస్ వరకు సాగింది. ర్యాలీ చివరివరకు తగ్గని అభిమానం ఎండను సైతం లెక్క చేయక తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు నాయకులు, కార్యకర్తలు ప్రజలు, గోపాలన్న అభిమానులు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన భూమన అభినయ్ రెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

ఎన్నికల కోడ్ విడుదల కావడంతో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ నామినేషన్ వేశారు. ఆయన తోపాటు తిరుపతిలో ఏడుగురు ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్ వేశారు. తొలిసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిచిన భూమన అభినయ్ రెడ్డి సంప్రదాయపదంగా తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుని తిరుపతి నియోజకవర్గ ఎన్నికల అధికారి అదితి సింగ్ కు నామినేషన్ పత్రాలు సమర్పించి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే అనంతరం ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ఆర్ ప్రసాద్, ఆర్ కృష్ణ చైతన్య, బండ్ల చంద్రశేఖర్, పి సోమశేఖర్ రెడ్డి, బి నవీన్, ఎస్ నరేష్ వేరువేరుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై జాగ్రత్త



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**అగ్నిమాపక సిబ్బంది అగ్ని మాపక వారోత్సవాలు సందర్భంగా గురువారం శ్రీకాళ హస్తి ది స్కూల్ లో అవగాహన సదస్సు నిర్వహిం చడం జరిగింది, విద్యార్థిని విద్యార్థులకు ఆయిల్ ఫైల్స్, గ్యాస్ ఫైస్, ఎలక్ట్రికల్ ఫైర్స్ వచ్చినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు, ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ పి సుశీల, యాజమాన్యం అగ్నిమా పక కేంద్ర అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

# నగరిలో గాలి భాను ప్రకాష్ నామినేషన్

**పుత్తూరు, మేజర్ న్యూస్:**నగరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గాలి భాను ప్రకాష్ భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్ర మానికి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించి ప్రజలు నాయకులు కార్యకర్తలు వేలాది సంఖ్యలో తరలివచ్చి ఆయనకు మద్దతు తెలిపారు. ర్యాలీ కార్యక్రమాన్ని ముందుగా నగరి కొత్తపేటలోని వినాయక స్వామి ఆలయం నుంచి స్వామివారికి పూజలు చేసి ర్యాలీగా తరలి వెళ్లారు అనంతరం ఎన్నికల అధికారి నామినేషన్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచే సత్త ఒక టిడిపికి మాత్రమే ఉందని ధీమా వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను తన గుర్తించాలని దోపిడీదారుల నుంచి నియోజకవర్గాన్ని కాపాడుకోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఆయన సూచించారు.

**నాన్నా.. నీ ఆశీస్సులతో ప్రజాక్షేత్రంలోకి వెళుతున్నా..**



**ఆశీర్వదించండి...**నామినేషన్ దాఖలు చేయడానికి ముందు దివంగత ప్రజా నేత, తన తండ్రి ముద్దు కృష్ణమ నాయుడు సమాధి వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి ఆశీస్సులు తీసుకొని నగరికి బయలుదేరారు. గాలి భాను ప్రకాష్ తోపాటు వడమాలపేట పుత్తూరు నాయకులు కార్యకర్తలు ప్రజలు వేలాదిగా తరలి నగరికి చేరుకొని ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# ద్రవిడ వర్సిటీ రిజిస్ట్రార్ రాజీనామా చేయాలి

**ఉద్యోగుల మధ్య చిచ్చు పడుతూ వర్సిటీని భ్రష్టు పట్టిస్తున్నారు**

**ఉన్నతాధికారులు వెంటనే రిజిస్ట్రార్ను సస్పెండ్ చేయాలనీ..తాత్కాలిక సిబ్బంది డిమాండ్**



**గుడుపల్లి, మేజర్ న్యూస్:**ద్రావిడ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఏ కే వేణుగోపాల్ రెడ్డి తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని వర్సీ తాత్కాలిక సిబ్బంది డిమాండ్ చేశారు. గురువారం వర్సిటీ పరిపాల భవనం ఎదుట బైఠాయించి రిజిస్ట్రార్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. గత 9 నెలలుగా వశీ తాత్కాలిక ఉద్యోగులకు జీతాలు అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా జీతాలు చెల్లించకపోవడంతో పాటు కొంతమంది తత్కాలిక ఉద్యోగులతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత రిజిస్ట్రార్ వర్సిటీని భ్రష్టు పట్టిస్తు న్నారని. వెంటనే ఉన్నతాధికారులు సైతం ఈయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వర్సిటీలో అభివృద్ధి ఎక్కడ పడిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని. వర్సిటీలో అభివృద్ధి పక్కన పెడితే కనీస జీతాలు సైతం వేయకుండా వేధిస్తున్నారని ఆరోపించారు. రిజిస్ట్రార్ వెంటనే తన పదవికి రాజీనామా చేసి తప్పుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. తాత్కాలిక సిబ్బందిలో కొంతమందిని తన వైపుకు తిప్పుకొని ఉద్యోగుల మధ్య చిచ్చు పెడుతూ జీతాలు వేయకుండా వర్సిటీలో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తమపై తప్పుడు కేసులు బనాయిస్తే ఊరుకునేది లేదని.. దీనిపై ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.



# దేవాంగ చేనేతల చే నూకతోటి రాజేష్ కు ఘన సత్కారం

**జగనన్న పై అభిమానం చాటుకున్న దేవాంగ చేనేతలు**

**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్ ...** తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలం ,కంచరపాలెం నందు దేవాంగ చేనేతలు ఉప సర్పంచ్ మచ్చా సుమతి ఆధ్వర్యంలో,వైసీపీ అభ్యర్థి నూకతోటి రాజేష్ కు ఘన సత్కారం చేసి,జగన్ పై తమ అభిమానం చాటుకున్న దేవాంగ చేనేతలు.చిలప నూలు మాల, తలపాగాతో, చేనేత చిహ్నం చరఖా (రాట్నం) ముందుంచి సత్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైసీపీ కార్యవర్గ సభ్యులు కంచరపాలెం బందిల సురేష్, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు పీవీ రమేష్, ప్రధాన కార్యదర్శి తులసిరామ్,చేనేత నాయకులు, మాచర్ల శేఖరయ్య, కన్నా చంద్రశేఖర్, కన్నా సుబ్రహ్మణ్యం, కన్నా శివయ్య, పృథ్వి రవి,జక్కల ప్రతాప్, తొందాపు చంద్రశేఖర్,దేవాంగ చేనేత మహిళా మణులు ఎం గిరిజ,కన్నా పార్వతి,కన్నా నాగారత్న,జె కాంచన,కె దేవకీ,సీనియర్ సిటిజెన్ దాక్షయమ్మ, సులోచనమ్మ, భూషణమ్మ తదితర వైసీపీ అభిమానులు,మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## సమస్యలవలయంలో
# వాకాడు గురుకులం

**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం వాకాడు లో**
**ఎక్కడా లేనివిధంగా మూడు రాజధానుల పాలనలా..**
**మూడు డార్మెటరీలలో విద్య సాగుతూ ఉండడం**
**హాస్యాస్పదంగా మారింది.**
**మూడు డార్మెంటరీలతో విద్యార్థుల ఇక్కట్లు**

**'మా స్కూల్లో చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి.. స్నానానికి బాత్రూంలు కూడా లేవు. తాగటానికి నీళ్లు లేవు. పడుకోవటానికి స్థలం లేదు. చదువుకోవటానికి కూడా అవ్వట్లేదు. మేం పక్కా పల్లెటూర్ల నుంచి వచ్చాం. మా అమ్మానాన్న చాలా కష్టపడ్డారు. మా మీద చాలా హొప్స్ పెట్టుకున్నారు. ఇక్కడ అంతా బాగుందనుకుంటున్నారు. కానీ చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి'' అంటూ విద్యార్థులు మేజర్ న్యూస్ వద్ద తమ సమస్యలను చెప్పుకొచ్చారు.**

వాకాడు మేజర్ న్యూస్

విద్యార్థులకు, విద్యాలయాలకు ప్రభుత్వం కోట్ల రూపాలయను ఖర్చు పెడుతోంది... అయితే ఏంటి ప్రయోజనం గురుకుల పాఠశాల మాత్రం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది... ఇది అధికారుల నిర్లక్ష్యమా... పాలకుల అలసత్వమా అంటూ స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాకాడు ఎస్ సి బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో సమస్యల వలయంలో ఉద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతన్నారు. గురుకుల పాఠ శాలలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ,విద్యార్థుల ఆరోగ్యం, విద్య పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. నాణ్యమైన భోజనం, మంచినీరు, వసతుల పరిశుభ్రత కరువైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు., మెరుగైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టు కుని రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లు ఖర్చు పెట్టి బహుళ ప్రయోజన వసతి ఉం డేలా నిర్మాణాలు చేపట్టినప్పటికీ ప్రి న్సిపల్ నిర్లక్ష్యంతో నిర్వీర్యం అవుతు న్నా. ఉన్న రెండు డార్మెంటరీలో ఇబ్బ ందులు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి రూ 4కోట్లతో 20 18 సంవత్సరములో నాలుగు కోట్ల వ్యయంతో మూడో డార్మెంటరీని నిర్మి ంచారు. విద్యార్థులు డార్మెంటరీ లోని కి చేరిన వెంటనే గదుల్లో పె చ్చులు ఊడి, తలపులు దెబ్బ తినడంతొ తిరిగి మళ్లీ విద్యార్థులను పాత డార్మెంటరీ లోనికి పంపించాల్సిన పరి స్థితి నెలకొందని. విద్యార్థుల సామాగ్రి పెట్టే ఒక డార్మెంటరీ లోను, తిన డం స్నానాలు చేయడం మరుగుదొడ్లు ఉపయోగించుకోవడం మరో డా ర్మెటరీ లోను, ఫ్యాన్లు లేని గదుల్లో చదువుకోవడం, నిద్ర పోవడం, నీళ్లు తాగడం ఒక డార్మెంటరీ లను ఏర్పాటు చేయడంతో విద్యార్థులు, తల్లి దండ్రులు ఆవేదన చెందు తున్నారు. మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీటిని అందించాల్సి ఉండగా అపరిశుభ్రమైన ట్యాంకుల్లోని నీటిని తాగుతూ పలువురు వి ద్యార్థులు వ్యాధులు బారిన పడుతున్నారు. విద్యా ర్థులు బోర్లలో ఉన్న నీటిని బకెట్లలో తోడుకొని వారి బట్టలను ఉతుకో వాల్సిన పరిస్థితి నెలకొందని. గత పది సంవత్సరాలుగా గురుకులంలో 100% ఫలితా లు వచ్చిన పరిస్థితి లేదు. ప్రిన్సిపల్ పర్యవేక్షణ ఉపాధ్యా యులపై లేకపోవడంతో ఉపాధ్యాయులు పట్టించుకోవడంలేదని పలు వురు చర్చించుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొర వచూపి రానున్న 2024బి25 సంవత్సరంలో అన్ని వసతులు గల గురు కులం గా వాకాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలగా తీర్చిది ద్దాలని విద్యార్థులు తల్లిదండ్రులు ఆశిస్తున్నాను.



# నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

**- ఉమ్మడి ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్**



నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అనంతరం విజయసంకేతనం తెలుపుతున్న గురజాల జగన్మోహన్, టిడిపి నాయకులు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజక వర్గ ప్రజలు తమ అమూల్యమైన ఓట్లతో తనను ఆశీర్వదించి గెలిపిస్తే చిత్తూరు నియోజకవర్గాన్ని ఉన్నత స్థాయిలో అబివృద్ధి పథంలో నడిపిస్తానని ఉమ్మడి పార్టీల చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన చిత్తూరు కలెక్టరేట్లో రెండు సెట్లు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాజీ మేయర్ కటారి హేమలతతో కలిసి రిటర్నింగ్ అధికారి పులి శ్రీనివాసులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం గురజాల మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలే దేవుళ్ళని, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈనెల 24వ తేదీ ఉదయం 11 గంటలకు ఉమ్మడి పార్టీల శ్రేణులు, తెలుగుదేశం అభిమానులతో భారీ ర్యాలీగా నామినేషన్ ను దాఖలు చేయనున్నట్లు గురజాల జగన్మోహన్ తెలిపారు.

## దొంగ ఓట్లు అడ్డుకోండి



**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** మే నెలలో జరుగునున్న ఎన్నికల్లో అధికార పార్టీ దొంగఓట్లుతో గెలిచేందుకు ప్రయత్నం చేస్తుందని, వారిని బలంగా అడ్డుకొని ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పిలుపునిచ్చారు. గురువారం ఆమె నివాసంలో 31 నుంచి 40 వార్డుల వరకు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, బూత్ కన్వీనర్లతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. సమయం దగ్గర పడుతుందోకొద్ది నాయకులందరూ సమిష్టిగా ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి గెలుపుకు కృషి చేసే విధంగా సహకరించాలని కోరారు. క్లస్టర్ ఇంచార్జి మునిశేఖర్ రాయల్, అధ్యక్ష కార్యదర్శులు బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## నీటి సరఫరా ట్యాంకర్లపై జీపీఎస్ నిఘా

**- నగర కమిషనర్ డా. జె అరుణ**



నీటి ట్యాంకర్లను పరిశీలిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్న్యూస్:** నగర పాలక సంస్థ పరిధిలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వ్యవస్థను క్రమబద్ధీకరించడం, పారదర్శకత కోసం నగర కమిషనర్ డా. జె అరుణ గట్టి చర్యలు చేపట్టారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా నగరపాలక నీటి ట్యాంకర్లు, అద్దె ట్యాంకర్లు వాటికి నిర్దేశించిన మార్గాల్లో కచ్చితంగా నీటి సరఫరా చేశాయా లేవా అని పర్యవేక్షించడం కోసం జీపీఎస్ నిఘా ఏర్పాటు చేశారు. వేసవి నేపథ్యంలో చివరన ఉన్నవారికి నీటి సరఫరా చేయడం, ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ద్వారా నిర్దేశించిన టాంకర్ నిర్దేశించిన ప్రాంతానికి వెళ్లిందా లేదా? ఎన్ని ట్రిప్పులు వెళ్లాయి అనే విషయాలను పక్కాగా పర్యవేక్షించనున్నారు. మున్సిపల్ ట్యాంకర్లకు, అద్దె ట్యాంకర్లకు జిపిఎస్ ట్రాకింగ్ అమర్చడం గత కొన్నాళ్లలో ఇదే మొదటిసారి. నగర పాలక సంస్థ పరిధిలో నీటి సరఫరా చేసే అద్దె ట్యాంకర్లు, నగరపాలక ట్యాంకర్లకు జీపీఎస్ ట్రాకర్లను బిగించారు. గురువారం నగరపాలక వాహనాలు షెడ్డులో ట్యాంకర్లకు జీపీఎస్ ట్రాకర్ల బిగింపు ప్రక్రియను కమిషనర్ డా. జె అరుణ పరిశీలించారు. జీపీఎస్ ట్రాకింగ్ యంత్రాల బిగింపు, వాటి పనితీరును పరిశీలించారు. జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను పక్కాగా పర్యవేక్షించాలని ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ఇదే తరహాలో నగరపాలక పరిధిలో చెత్త తరలించే వాహనాలకు త్వరలో జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వివరించారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, డీఈ వెంకట ప్రసాద్, ఏఈ లోకేష్ పాల్గొన్నారు.

## బంగారుపాళ్యంలో ఎస్పీ మణికంఠ చందోల్ ఆకస్మిక తనిఖీ

**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని. బంగారుపాలెం జడ్పీ హైస్కూల్ పోలీస్ స్టేషన్, పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు,ముఖ్యమైన కేసులు,స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ,వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో మౌలిక స్థితిగతులు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లో తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది నిష్పక్షపాతంగా ఎలాంటి అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టుల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని,అక్రమ రవాణాలు ఆకట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు పోలీసు వారి విధులకు సహకరించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో సిఐ లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.




పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్

## కలిసికట్టుగా పని చేద్దాం.. జగనన్నను సీఎం చేద్దాం...

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి**

**పెనుమూరు, మేజర్న్యూస్:** జరగబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసి కట్టు జగనన్నను సీఎం చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఉన్నారు. గురువారం స్థానిక పులిగుంటేశ్వర దేవస్థానం ఆలయ ప్రాంగణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ప్రతి జిల్లా ప్రతి మండలం ప్రతి గ్రామం ప్రతి వీధి సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందాయని ఇలాంటి అభివృద్ధి ఏ ప్రభుత్వం చేయలేదని ఆయన అన్నారు. నవరత్న పథకాలతో ప్రతి కుటుంబంలో చిన్నారుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చే విధంగా విరవిగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. నేడు రాష్ట్రంలో అతి నీచ రాజకీయాలు చేస్తున్న చంద్రబాబు నాయుడు కూటమి పార్టీలతో జెండాలను జత కట్టుకుంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న నవరత్న పథకాలను తొక్కలనేదే కూటమి పార్టీలు చేస్తున్న విశ్వ ప్రయత్నాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి కృపా లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సీఎం జగనన్న చేసిన అభివృద్ధిని చూసి సార్వత్రిక ఎన్నికలలో జీడీ నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని అయిన తనకు, ఎంపీ అభ్యర్థి రెడ్డప్పకి మీ అందరి అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి మమ్మల్ని అఖండ మెజార్టీతో గెలిపించాలని నాయకులను, కార్యకర్తలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి, మహాసముద్రం కిరణ్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కామసాని విజయ్ కుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు గోవింద రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, జిల్లా వైకాపా కార్యవర్గ సభ్యుడు మోహన్, వైసీపీ యూత్ అధ్యక్షులు లోకేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ కో ఆప్షన్ నెంబర్ ఆమెన్, వడ్డెర సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్ ,సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, బాలాజీ రెడ్డి, దేవరాజు రెడ్డి, వాసు దేవ రెడ్డి, ఇరగమ రెడ్డి, భూపతి నాయుడు, చెన్నకేశవ నాయుడు, నరసింహారెడ్డి, కృష్ణా రెడ్డి, నవీన్ కుమార్, వైసీపీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

## శ్రీవారి సొమ్ముతో సుపుత్రుని ఎమ్మెల్యే చేయాలని భూమన కోరిక

**- ఉమ్మడి పార్టీల నేతలు విమర్శలు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచుకున్న వైసిపి వ్యవస్థాపకులు వైయస్ జగన్ ను ఏ మాత్రం తగ్గకుండా తిరుపతిని కేంద్రంగా చేసుకొని ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి ఆయన కుమారుడు కార్పొరేషన్ ఉపమేయర్ అభినయ్ రెడ్డిలు నగరాన్ని అభివృద్ధి ముసుగులో పూర్తిగా దోచుకుతున్నారని, దీనికి తోడు టీటీడీ చైర్మన్ హోదాలో కరుణాకర్ రెడ్డి శ్రీవారి నిధులను స్వప్రయోజనాల కీర్తి కోసం ఖర్చు చేస్తున్నారని జనసేన అధికార ప్రతినిధి కీర్తన భారీ విమర్శలు చేశారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భాజపా నేత సామంచి శ్రీనివాస్, టిడిపి నగర కార్యదర్శి మహేష్ యాదవులతో కలిసి మాట్లాడారు. వెంకన్నకు భక్తులు సమర్పిస్తున్న ధనాన్ని యాత్రికుల సదుపాయం కోసం ఖర్చు చేయకుండా తిరుపతిలో భూమన కుటుంబం కీర్తిని పెంచుకుంటూ కమిషన్లు వెనకేసుకుంటూ అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా అబ్బా అబ్బాయిలు కీర్తి గడించారన్నారు. భూమన కుటుంబానికి ఓటమి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. అనంతరం బిజెపి అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో నగరాన్ని దోచేసిన భూమన కుటుంబం పెద్దకాపు వీధిలో దాదాపు 2000 కుటుంబాల ఉసురుపోసుకున్నారన్నారు. తిరుపతిలో భూమన ఫ్యామిలీ చేతిలో దోపిడికి గురైన కాంట్రాక్టర్లు, భవన యజమానులు ఇతరత్రా వారంతా భూమన బాధితుల సంఘంగా రిజిస్టర్ ఆఫీస్ లో సంఘాన్ని రిజిస్టర్ చేసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం టిడిపి నగర కార్యదర్శి మహేష్ యాదవ్ మాట్లాడుతూ రాజకీయ స్వలాభం కోసం కుటుంబాలను చీల్చిన ఘనత భూమనదేనన్నారు. కట్ట జయరాం యాదవ్ పై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు పెట్టి భయాందోళనకు గురిచేసారని ఆరోపించారు. నగరంలోని ప్రతి గడప గడప ను పలకరిస్తే భూమన బాధితులు కోల్లాలని కూటమి నేతలు తెలియజేశారు. తమ జనసేనాని మంచి వ్యక్తిని ఎమ్మెల్యేగా నిలబెట్టారని అందుకే వైసిపి వారు తమ తిరుపతి అభ్యర్థి ఆరణిని విమర్శించలేకపోతున్నారని కొనియాడారు. అదేవిధంగా బిజెపిఎంపీ అభ్యర్థి వరప్రసాద్ ఆణిముత్యం లాంటి వ్యక్తి అని కొనియాడారు. వీరి ఇరువురిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక ఓటర్లను అభ్యర్థించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కీర్తన, సామంచి శ్రీనివాస్, మహేష్ యాదవ్

## కమ్మ భవన్ నిర్మాణానికి భూమి పూజ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారి దర్శనార్థం సుదూర ప్రాంతాల నుంచి తిరుపతికి విచ్చేసే కమ్మ సామాజిక వర్గంతో పాటు అందరికీ ఉపయోగకరంగా సకల సౌకర్యాలు వసతులతో కూడిన కమ్మ భవన్ నిర్మాణానికి ఈనెల 21వ తేదీన భూమి పూజ చేపడుతున్నట్లు కమ్మ అభ్యుదయ సంక్షేమ సంఘం అధ్యక్షులు (కాస్) పులిపాటి పురంధర్ నాయుడు తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కమ్మ అభ్యుదయ సంఘం నాయకులతో కలిసి మాట్లాడారు. ఆర్గనైజింగ్ సెక్రెటరీ వేమూరు జయరాం ప్రసాద్ మాట్లాడుతూ పేరూరు కూడలి వకుళమాత ఆలయం సమీపంలో ఈ భవన నిర్మాణానికి 21న విశ్రాంత సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ కోసరాజ వీరయ్య చౌదరి ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేస్తారన్నారు. అలానే ఎంతోమంది ప్రముఖులు, ప్రముఖ పారి శ్రామికవేత్త గల్లా రామచంద్ర నాయుడు, మాజీ మంత్రి అరుణకుమారి, కొల్లూరు ఇందుశేఖర్ వంటి ప్రముఖులు హాజరవుతున్నారన్నారు. దాతల సహకారంతో ఆరు కోట్ల రూపాయలను పోగుచేసి 86 సెంట్లు భూమిని కొనుగోలు చేశామన్నారు. 35 కోట్ల అంచనాలతో అంతర్జాతీయ కమ్మ భవన్ తగిన అన్ని సౌకర్యాలతో నిర్మిస్తామన్నారు. కమ్మవారికే కాకుండా అందరికీ ఈ భవన్ సేవలు అందేలా సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాస్ ప్రధాన కార్యదర్శి డి.గుర్రప్ప నాయుడు, కోశాధికారి తమ్మినేని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రామచంద్ర నాయుడు, గోవిందప్ప నాయుడు, లీలా కృష్ణమ నాయుడు, చక్రపాణి, ఏబి నాయుడు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమ్మ అభ్యుదయ సంఘం కార్యవర్గం నాయకులు

## వైసీపీ నుంచి టీడీపీలోకి వరుస చేరికలు

**– పులివర్తి నాని సమక్షంలో సైకిల్ ఎక్కుతున్న నేతలు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక కొందరు ఆ పార్టీని వీడుతున్నారు. గురువారం తిరుపతి రూరల్ మండలం సప్తగిరి కాలనీ పంచాయతీకి చెందిన నారాయణ, మహేంద్ర, బాలసుబ్రమణ్యం, వీరాస్వామి, మునుస్వామి, మునిరత్నం, రా జేష్, సంతోష్, నాగయ్య, లలితమ్మ, కాటయ్య, ఈశ్వరమ్మ, చెంగారెడ్డి, అమ్ములు అక్క, గంగాదేవి, లత, బాబు తదితరులు పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఏళ్ల తరబడి జెండాలు మోసిన వైసీపీలో గుర్తింపు లేదని పార్టీలో కొత్తగా చేరిన వారన్నారు. ఓటమి చెందినా గత 5 ఏళ్లుగా పులివర్తి నాని ఆయన సతీమణి పులివర్తి సుధారెడ్డి, కుమారుడు పులివర్తి వినీల్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. పులివర్తి నాని భారీ మెజార్టీ మేమంతా కృషి చేస్తామని తెలిపారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్యాయంగా నా రేకులషెడ్ కూల్చేశారు.. న్యాయం చేయండి



**– ఓ మహిళ వినతి**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** నాకు అన్యాయం చేశారు.. నాకు న్యాయం చేసి నన్ను ఆదుకోవాలి ..40 సంవత్సరాలుగా తమ అనుభవంలో ఉండి పంచాయతీ పనులు కరెంటు బిల్లులు పట్టుకుంటూ ఉన్న రేకుల షెడ్డును దౌర్జన్యంగా అధికారుల సహకారంతో పలువురు కూల్చివేశారని మండలంలోని నాగయ్యగారిపల్లికి చెందిన జానకమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా తాము నిర్మించుకున్న రేకుల షెడ్డు ను కూల్చివేసే తమకు జీవనాధారం లేకుండా చేశారని ఆమె వెల్లడించారు. మా గ్రామంలో సునీల్, నాగరాజ నాయుడు, మహేంద్ర నాయుడు అనే వ్యక్తుల వీఆర్వో వెంకటేశ్ కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈభూమిపై తిరుపతి సివిల్ కోర్టు స్టే ఆర్డర్ ఉన్న పట్టించుకోకుండా దౌర్జన్యంగా కొంత మంది స్వార్థపరులు చెప్పారని కూల్చివేశారన్నారు. దీనిపై చంద్రగిరి పోలీసులకు సైతం ఫిర్యాదు చేశామని, పోలీసులు కూడా పట్టించుకోవడంలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తాసిల్దార్ ను కలిసి విన్నవించామని, కోర్టులో ఉన్న స్థలాన్ని ఎవరు అంటుకోరాదని, నా అనుమతి లేకనే వీఆర్వో వెంకటేష్ షెడ్డు ధ్వంసం చేశారని, దీనిపై మీరు ఫిర్యాదు చేసుకోవచ్చని ఆయన తెలిపారని జానకమ్మ వెల్లడించారు.

## నేడు పెద్దిరెడ్డి నామినేషన్

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆరు మండలాలలో ప్రతి గ్రామపంచాయతీ నుండి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్‌కు ప్రతి కార్యకర్త నేడు హనుమంతరాయుని దిన్ని చేరుకుంటారు. అక్కడి నుండి పాదయాత్రగా వచ్చి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. నాయకులు అన్నీవసతులు ఏర్పాట్లుచేశారు. మేము సిద్ధం మీరు సిద్ధమేనా అని అంటున్నారు.

## అభివృద్ధి చూసి పెద్దాయన్ను గెలిపిద్దాం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పరికిదొన గ్రామపంచాయతీలో వైకాపా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మిదేవి మాట్లాడుతూ మన జగనన్న పాలనలో నవరత్నాలను శృష్టించి, సంక్షేమ ఫలాలు ఎప్పుడు రాలేదని, మన కుటుం బానికి మంచి జరిగి ఉంటేనే మనం జగనన్నకు అండగా నిలబడుదాం అని, రైతుభరోసా, అమ్మఒడి, చేయూత, విద్యాదీవెన వంటి పథకాలు, అలాగే అవ్వతాతలకు పించను ప్రతి నెలా ఇంటివద్దకే వలంటీర్లు తెచ్చిఇస్తున్నారని ఈ రోజు మన పిల్లలు మంచిగా ఇంగ్లీషు మీడియం చదువుచున్నారు అంటే కారణం జగనన్నే అని, ఆవిడ అన్నారు.కావున రాబోవు సార్వత్రిక ఎన్నికలలో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి అసంబ్లీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని,పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అఖండమెజారిటీతో గెలిపించాలని ఆవిడ కోరారు. ఈ కార్యక్రమం లో పరికిదొన బాబు,తొండా శ్రీరాములు, యం.పి.టి.సిలు మాజీ యం.పి.టి.సిలు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్‌తో మొదలైయింది బొజ్జల సుధీర్ రెడ్డి ఘన విజయం - ఎంజీ రెడ్డి

**- విజయం తథ్యం, మెజారిటీ లక్ష్యం - రేణిగుంట తెలుగు తమ్ముళ్లు ఆకాంక్ష**



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి నామినేషన్‌తో ఆయన విజయం ముందుగానే మొదలైందని టిడిపి యువ నాయకులు ఎంజిరెడ్డి పత్రిక ప్రకట విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంజిరెడ్డి తెలుపుతూ బొజ్జల సుధీర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి హాజరైన జనసందోహం చూసి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆయన గెలుపు తగ్గించమని అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా అభివృద్ధి చెందాలంటే బొజ్జల సుధీర్ రెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలవాలని, గెలుపే కాకుండా అత్యధిక భారీ మెజారిటీతో నియోజకవర్గ ప్రజలందరూ సమిష్టి కృషితో పనిచేసి ఆయనను గెలిపించుకొని అసెంబ్లీకి పంపించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడేందుకు ప్రతి ఒక్కరూ బొజ్జల సుధీర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించుకునే బాధ్యత మనందరికీ ఉందని ఎంజి రెడ్డి అన్నారు. అంతేకాకుండా శ్రీకాళహస్తి నియోజకవర్గ రాజకీయ చరిత్రలో, మాజీమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడిగా, అయన వారసత్వ రాజకీయం, అందిపుచ్చుకుంటూ ఆయన యొక్క బాటలో పని చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రతిదీ రాజకీయంమన్న కోణంలోనే కాకుండా పేద ప్రజలందరికీ, సాయం చేసి గుణం కలిగిన నాయకుడని అదేవిధంగా తనను నమ్ముకున్న క్రింది స్థాయి నాయకులను, కార్యకర్తలను బొజ్జల అభిమానులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, తమని, తమ కుటుంబాన్ని, నమ్మిన వారిని మోసం అనే గుణం లేకుండా రాజకీయం చేసే ఏకైక నాయకుడు బొజ్జల సుధీర్ రెడ్డి అని అన్నారు. ఏదేమైనాప్పటికీ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గమే కాకుండా రేణిగుంట మండలం పట్టణ ప్రజల ప్రతి ఒక్కరూ బొజ్జల సుధీర్ రెడ్డికి ఓటు వేసి అనను గెలిపించుకునే బాధ్యత మనందరినీ ఎం జి రెడ్డి తెలిపారు.

## సంజీవన్న గెలుపుతోనే సూళ్ళురుపేట నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

**– 11వ వార్డు కౌన్సిలర్ పాపారెడ్డి చంద్రారెడ్డి**



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** వైకాపా సీనియర్ నాయకులు, 11వ వార్డ్ కౌన్సిలర్ పాపారెడ్డి చంద్రారెడ్డి, వైసీపీ నాయకులతో కలిసి గురువారం 43 బూత్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 2000 కోట్ల రూపాయలతో నియోజక వర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు.అవినీతి అవతలకు తావు లేకుండా అర్హత కలి గిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథ కాలు అందిస్తూ ప్రజల గుండెల్లో చెరగ ని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. నాయుడుపేట మున్సిపా లిటీ పరిధిలోని ఒక్క 11వ వార్డు లోనే ఇంచుమించు కోటి రూపా యల ఖర్చుపెట్టి అభివృద్ధి పను లు చేపట్టామన్నారు. ప్రజా బాంధ వుడు ప్రజాసేవలో నిత్యకృషి వలుడు,సౌమ్యుడు అయిన సంజీవన్న సూళ్ళురు పేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా దొరకడం నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టం అని తెలి పారు.2024 మే13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవన్నను,తిరుపతి పార్లమెం టు ఎంపీ అభ్యర్థి గురు మూర్తిని అఖండ మెజారిటీతో గెలిపించా లని 43 బూత్ లో ఓటర్లను కోరా రు.పనిచేసే ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలని కోరారు.బడుగు బలహీన వర్గాలు వారి కోసం సీఎం జగనన్న ప్రవేశపెట్టిన సంక్షే మ పథకాలు మళ్లీ అందాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొని రావా లని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కిషోర్ రెడ్డి, కోటేశ్వర రావు, రమేష్, రఫీ, ఉమ మ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అలిపిఎస్ఐ రాజశేఖర్ కోరారు. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో బిఎస్ఎఫ్ పోలీసులు గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు ఈస్ట్ సబ్‌డివిజన్ అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎస్.ఎల్.వి నగర్, గోవింద నగర్, ఉపాధ్యాయ నగర్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాల్లో బిఎస్ఎఫ్ బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలిపిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## రైలు నుండి జారిపడి గుర్తుతెయని మహిళ మృతి



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో ఉత్తర యార్డు వద్ద రైలు నుండి గుర్తుతెలియని మహిళ జారిపడి మృతి చెందింది. రైల్వే ఎస్ఐ కొండప నాయుడు కథనం మేరకు సుమారు 35 సం. వయస్సు గల గుర్తు తెలియని మహిళ గుర్తుతెలియని రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు రైలు నుండి జారి పడి అక్కడికి అక్కడే పడి మృతి చెందిందన్నారు. వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు

**– రాయలపురంలో చెవిరెడ్డి లక్ష్మికి అపూర్వ సాగతం**

**– చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించాలని విజ్ఞప్తి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ ఫలాలు. గత ఐదేళ్ళలో ఏ ప్రభుత్వం అందించని పథకాలు ఇచ్చి జగనన్న తమ కుటుంబాలను ఆదుకున్నారు. ప్రతి ఇంటికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు వ్యక్తి గత సేవా కార్యక్రమాలు చేశారు. అవన్నీ గుర్తుంచుకుని మోహిత్ రెడ్డిని ఆదరించి గెలిపించాలని చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి మండలం రాయలపురం పంచాయతీ వెంకటంపేట, తొటిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం చెవిరెడ్డి లక్ష్మి ప్రతి ఇంటికి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కరోనా సమయంలో చెవిరెడ్డి కుటుంబ సభ్యులు చేసిన సాయం, సంక్షేమ పథకాలతో పొందిన లబ్ధిని గుర్తు చేశారు. రాయలపురం మహిళలు చెవిరెడ్డి లక్ష్మికి అపూర్వ స్వాగతం పలికి తమ మద్దతు తెలిపారు. తండ్రికి తగ్గ తనయుడుగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జనం ముందుకు వచ్చారని, పెద్ద మనస్సు చేసుకుని గెలిపించాలని కోరారు. అధికారంలో ఉన్నా.. లేకపోయినా... కష్టం వచ్చినా... పండగ వచ్చినా... ఎలాంటి ఆపద వచ్చినా చంద్రగిరి ప్రజలకు చెవిరెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆమె తెలిపారు. తమ కుటుంబ సభ్యుల కంటే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలను ఎక్కువగా చూసుకున్నారున్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన సేవకు రుణం తీర్చుకోవాలంటే ఆయన బిడ్డను ఎమ్మెల్యేగా చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠంలో వైభవంగా సీతారాముల కళ్యాణం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలం లోని రాయల చెరువు సమీపంలో గల శ్రీ శక్తి పీఠం ఆవరణలో శ్రీరామ నవమి పురస్కరించు కొని శ్రీ సీతారాముల స్వాములకు వేద పండి తులు అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగానే గురువారం వసంత నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మహా పూర్ణహౌతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి, స్థానిక పీఠాధిపతి రమ్యానంద భారతి మహాస్వామిని పూర్ణహౌతుల్లో పాల్గొని భక్తులకు ఆశీర్వాదాలు అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంతో పాటు తీర్థప్రసాదాలు అందించారు. భక్తులకు పీఠాధిపతులు వసంత నవరాత్రుల ఉత్సవాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూ రు రెండోవ పట్టణంలోని శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఒలింపియాడ్ ఎగ్జామ్స్‌లో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రైజ్ లను అందచేశారు. అదే విధంగా కో కరిక్యులమ్ యాక్టివిటీస్ లలో తైక్వాండో, స్కేటింగ్, చెస్,క్లాసికల్ డ్యాన్స్ భాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు బహతులను అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రగతి సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యన్ని ఎంచుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో, రోటరీ క్లబ్ డైరెక్టర్ సనత్ కుమార్ రెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు సేగు ప్రసాద్, అర్. ఎస్.ఎస్ సభ్యులు మురళీ నాయుడు, నవకోటి నాయుడు ,అకాడమీ కో-ఆర్డినేటర్ హరి కృష్ణ, అకాడమిక్ డీన్ సునీల్ రాజ్, ప్రైమరీ ఇన్చార్జి సీహజు, సింధూ పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభి వృద్ధి చెందాలంటే వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి. నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే కిలివేటి సంజీవయ్య ఎమ్మెల్యేగా గెలవాలని మీ అందరి ఆశీ స్సులు కావాలని మున్సిపల్ ప్రజలను కోరిన వైసిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి. గురువారం నాయుడుపేటలోని పోలేరమ్మ అమ్మవారి దర్శించుకుని ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక ఆధ్వర్యంలో గడియారం సెంటర్ నుండి ప్రచార కార్యక్రమం మొదలైంది. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి తో పాటు నాయకులు కౌన్సిలర్లు అభిమానులు భారీగా పాల్గొన్నారు. గడియారం సెంటర్ నుండి బజార్ వీధిలో ప్రతి షాపు యాజమానితో పలకరిస్తూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై ముద్రించి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తద్వారా రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని. నియోజకవర్గ ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్యను ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని. అలాగే ఎంపీ అభ్యర్థిగా మద్దెల గురుమూర్తిని దీవించాలని ప్రతి ఒక్కరిని కోరారు. ప్రతి ఒక్కరికి పాంప్లెట్ పంపిణీ చేస్తూ వారి చల్లని దీవెనలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కౌన్సిలర్లు అభిమానులు భారీగా పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## అధికారం కోసం చంద్రబాబు దిగజారుడు మాటలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తాన అధికారం కోసం ప్రజలను మభ్య పెట్టడం, వారు మనోభావాలను కించపరచడం చంద్రబాబు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం బాలాజీ ధ్వజమెత్తారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల వాలంటీర్లపై వారి మనోభావాలు దెబ్బ తినే విధంగా దుష్ప్రచారం చేసి నేడు 10000 ఇస్తామని చెప్పడం చంద్రబాబు రాజకీయ దిగజారుడుకి నిదర్శనమన్నారు. కులమతాలకు అతీతంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు నవరత్నాల పథకాలతో సంక్షేమాన్ని అందించిన సంక్షేమ సారధి సీఎం జగన్ అన్నారు. ఒకప్పుడు పెన్షన్ ఇవ్వాలంటే మరొకరు జాబితా నుండి తీసేయాల్సి వచ్చేదని, నేడు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్స్ ఇచ్చే విధంగా జగన్ చొరవ చూపారున్నారు. క్షేత్రస్థాయిలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు అందాల్సిన ప్రతి ప్రభుత్వ సేవ అందించిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. ఏపీలో ఉన్నత వర్గాలకు పేద వర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయని, ఎన్నికల్లో వైసీపీ మళ్ళీ తిరిగి అధికారం చేపడుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వైసిపి మహిళ ప్రతినిధులు కవిత, విజయ, ఉష, విజయలక్ష్మి, రాజేశ్వరి, రాధా, పద్మజ, అనిత పాల్గొన్నారు.



# దళారుల పెత్తనానికి దర్పణం!




**పాకాల, మేజర్‌న్యూస్:** పాకాల సబ్ రిజిస్టర్ కార్యాలయం వింత పోకడ ప్రజలు ముక్కున వేలేసుకునేలా చేస్తోంది. దళారుల పెత్తనానికి దర్పణంగా నిలుస్తున్న ఈ కార్యాలయం లో ఆ నలుగురు ప్రైవేట్ వ్యక్తుల నడుమ సబ్ రిజిస్టర్ విధులు కాసుల వర్షాన్ని కురిపిస్తోంది. రెగ్యులర్ ఉద్యోగులకు మించి ఆ నలుగురు ప్రైవేట్ వ్యక్తులు చొరబడుతూ చేస్తున్న విధులు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి మాయని మచ్చగా నిలుస్తున్న... పట్టించుకునే నాథుడు కనుచూపు మేరలో కానరావడం లేదు. అడిగిన సొమ్ము ఇస్తే ఏమైనా చేసి పెట్టడం.. లేకపోతే కొర్రీలతో ఫైల్ ను ముందుకు కదలనివ్వక పోవడం.. చివరికి కాసులు ఇస్తే కార్యాలయాన్ని అయినా రాసిచ్చే దుస్థితికి దిగజా రిన వ్యవహారం పట్ల ప్రజలు,రైతులు, పాత్రికేయులు ఇదేమిటని ప్రశ్ని స్తే ఇట్స్ కామన్.. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులు విధు లు నిర్వహించడం ఆనవాయితీ అంటూ సబ్ రిజిస్టర్ లక్ష్మి నారాయణ చెప్పుకు రావడం కన్నా.. దిగజారుడుతనం.. బరితెగింపునకు నిదర్శనం మరొకటి ఉండదేమో..?

**వాస్తవ విషయాలను ఓసారి పరిశీలిస్తే..** జిల్లా రిజిస్ట్రార్, స్టాంపులు అధికార్లు పర్యవేక్షణ లోపం కారణంగా పాకాల సబ్ రిజిస్ట్రార్, స్టాంపులు కార్యాయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సబ్ రిజిస్ట్రార్ నల్గురు ప్రవేటు వ్యక్తులను అనధికారికంగా విధులలో నియమించు కొని వారి ద్వారా పలు రకాల పనులు నిర్వహించి త ద్వారా రైతులు నుంచి మామూళ్ళు వసూళ్ళు చేసి స్వాహచేస్తున్నట్లు సమాచారం. దీనిని ఆశ్రగా తీసుకున్న ప్రవేటు వ్యక్తులు అధికారాన్ని చలాయిస్తూ ప్రజల నుంచి భారీగా వసూళ్ళు చేస్తున్న ట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పాకాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ప్రభుత్వ ఉద్యోగులుగా సబ్ రిజిస్ట్రార్ గా ఎం.ఎస్ .లక్ష్మీ నారాయణ, సీనియర్ అసిస్టెంట్, గా పెంచల కుమార్, జూనియర్ ఆసిస్టెంట్లుగా రాణి,రేణుక, అరుణకుమార్, ఉదయ్ కిరణ్ ,అటెండర్ గా సుజాత, విధులు నిర్వహిస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలు మేరకు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో రెగ్యులర్ ఉద్యోగులు చేత డ్యాకు మెంట్ లు స్టానింగ్,వ్యాలు వేషన్స్ , ఈసీలు,నకలు తోపాటు డ్యాకు మెంట్, డిజిటల్ వేలు ముద్రలు, ఈ సిగ్నేచర్ వంటి పనులు అన్ని చేయాల్సి ఉంది. అయితే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాకాల సబ్ రిజిస్ట్రార్ కు అనుకూలంగా ఉన్న వికోటకు చెందిన యస్వంత్, అయ్యప్ప గారిపల్లికి చెందిన మనోహర్, పులిచర్ల మండ లానికి చెందిన శేఖర్, ఈశ్వర్ వంటి అనే నల్గురు ప్రవేటు వ్యక్తులను దళారులు గా సిబ్బంది కొరత పేరుతో ఆనధికారకంగా నియమించుకొని వారు దళారులు అవతారం మెత్తి ప్రతి రోజు పాకాల సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు ఐరాల,పులిచర్ల, వెదురుకుప్పం, పూతలపట్టు, పెనుమూరు, పాకాల తదితర ప్రాంతాల నుంచి రైతులు వివిధ రకాల భూమి లను రిజిస్టేషన్ చేసుకోవడం కోసం తరలి వస్తున్న రైతుల నుంచి భారీగా వసూళ్ళు చేస్తన్నట్లు తెలిసింది. దళారులకు అడిగినంత నగదు ఇస్తే సబ్ రిజిస్ట్రేషర్ కోరింది రిజిస్టేషన్ చేసి ఇస్తామని విచ్చిల విడిగా వాసూళ్ళుచేస్తున్నట్లు సర్వత్ర ఆరోపణలున్నాయి. అడి గిన డబ్బులు ఇవ్వలేదంటే నిబంధనలు పేరుతో ఎదో ఒక కొర్రీ వేసి ఫైళ్ళు పక్కన పెట్టుతున్నారని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. అడిగిన డబ్బులు ఇస్తే ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పాటించ కుండనే గ్రామ కంతాలు,దేవాదాయశాఖ భూములు రిజిస్టేషన్ చేస్తారని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ కంత భూములకు విఆర్ ఓ,గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుభవ దృవీకరణ పత్రాలు ఇవ్వకపోయినా సబ్ రిజిస్ట్రార్ ప్రవేటు దళారులు కలసి నకిలీ చీలు తయారు చేసుకొని భారీగా డబ్బులు తీసుకొని రిజిస్టేషన్ చేస్తున్నారని ప్రజలు ఆవేదన వెళ్లబుచ్చారు. పాకాల సబ్ రిజిస్ట్రార్ సిబ్బంది కొరత పేరుతో ప్రవేటు స్వయంగా నల్గురు ప్రవేటు వ్యక్తులను ఏర్పాటు చేసు కొని వారిద్వారా డ్యాకు మెంట్లు స్టానింగ్,వ్యాలు వేషన్లు, ఈసీలు, నకల్లు, తోపాటు డ్యాకు మెంట్ డిజిటల్ వేలు ముద్రలు, ఈ సిగ్నేచర్ వంటి రిజిస్టేషన్ ప్రక్రియలు చేయించడం చేత రిజిస్టేషన్ లో అవక తవకలు జరిగి నందుకు గతంలో ప్రజలుకు సబ్ రిజిస్ట్రార్‌కు ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది ని స్థానికులు చెప్పు తున్నారు. రిజి స్ట్రార్ కార్యాలయంలో ప్రవేటు వ్యక్తులుతో ప్రభుత్వ విధులు నిర్వహించి ప్రభుత్వ భూములు గ్రామ కంతం ,భూములు దేవాదాయ ధర్మాదా య శాఖా భూములు ను, విఆర్ఓ,గ్రామ పంచాయతీ కార్యదర్శి నకిలీ సీలు తో నకిలీ దృవీకరణ పత్రాలతో రిజిస్టేషన్ చేస్తున్న సబ్ రిజిస్ట్రార్ పై సమగ్రమైన విచారణ జరిపి నకిలీ,దృవీకరణ పత్రాలకు,ప్రవేటు దళారుల వ్యవస్థకు కళ్ళెం వేసి తగు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారుల అనుమతితోనే ప్రైవేట్ వ్యక్తులు పనిచేస్తున్నారు: సబ్‌రిజిస్ట్రార్ ఎంఎస్.లక్ష్మీ నారాయణ**

పాకాల సబ్ రిజిస్ట్రార్ ఎం.ఎస్ లక్ష్మీ నారాయణను పాకాల సబ్ రిజిస్ట్రార్ స్టాంపులు కార్యాలయంలో ప్రవేటు వ్యక్తులు విధులు నిర్వహణపై మేజర్ న్యూస్ వివరణ కోరగా పాకాల సబ్ రిజిస్ట్రార్ స్టాంపులు కార్యాలయంలో యస్వంత్, మనోహర్, శేఖర్, ఈశ్వర్ అనే నల్గురు ప్రవేటు వ్యక్తులు విధులు నిర్వహించడం వాస్తవం. అయి తే తాను స్వయంగా ఏర్పాటు చేసుకోలేదని సిబ్బంది కొరత కారణం గా జిల్లా అధికార్లు అనుమతి తోనే నియమించుకొవడం జరిగింది. పాకాల సబ్ రిజిస్ట్రార్ స్టాంపులు కార్యాలయంలోనే కాదు ప్రవేటు వ్యక్తులు విధులు నిర్వహించేది.ప్రతి సబ్ రిజిస్ట్రార్ స్టాంపులు కార్యాలయలలో ప్రవేటు వ్యక్తులు విధులు నిర్వహించడం అనువాయితిగా మారిందని ముక్తాయింపు ఇచ్చారు.

## పోలీసుల వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే అమాయకులను బలి చేస్తున్నారు

- మైనర్ బీసీ యువకుల పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించడం క్రూరం
- బోండా ఉమాని అరెస్ట్ చేయడానికి పోలీసులు కుట్ర
- చిత్తూరు జిల్లాలో టిడిపి నాయకుల ధ్వజం

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై కృష్ణాజిల్లాలో జరిగిన గులకరాయి దాడిలో అమాయకమైన బిసి మైనర్ యువకుల్ని బలి చేయడానికి పోలీసులు కుట్ర పన్ను ఉన్నారని తెలుగుదేశం జిల్లా నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పైన దాడి జరిగితే పోలీసుల వైఫల్యాన్ని కప్పి పుచ్చుకోవడానికి అమాయకమైనటువంటి బీసీ మైనర్ యువకుల్ని అరెస్టు చేసి నాలుగు రోజులుగా చిత్రహింసలకు గురి చేస్తున్నారని. యువకుల్ని తల్లిదండ్రులకి ఇప్పుడే పంపిస్తామని చెప్పి నమ్మబలికి తీసు కొచ్చి ముఖ్యమంత్రి పైన దాడి జరిగిన ఘటనలో వారిని ఇరికించడం దుర్మార్గం. ఇది ప్రజా హక్కుల్ని, పౌర హక్కుల్ని కాలరాయడమే అవు తుందన్నారు. ఏ వ్యక్తి నైనా పోలీసులు అరెస్టు చేసిన 24 గంటల్లో మేజిస్ట్రేట్ ముందు ప్రవేశ పెట్టవలసి ఉండగా, అక్రమంగా తమ కస్టడీలో ఉంచుకొని పోలీసులు, వేధింపులకు, థర్డ్ డిగ్రీ నీ ప్రయోగిస్తు న్నారు. పైగా ఈ ఘటనలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పోలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమా ను బాధ్యుడిగా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దాడి చేసింది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే అని కలరింగ్ ఇవ్వడానికి నానా విధాల తంటాలుపడుతున్నారు. 2019 ఎన్నికల్లో గెలవడానికి శీను అనే దళిత యువకుడ్ని బలి చేశారు. ఇప్పుడు 2024లో గెలవడానికి సతీష్, దుర్గారావు అనేటువంటి బీసీ యువకుల్ని బలి చేయడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. ఈ సారి ముఖ్యమంత్రి ఆడుతున్న నాటకానికి బీసీలు, ఎస్సీలు తగిన విధంగా గుణపాఠం చెబుతారని, ముఖ్యమంత్రి పర్యటనలో భద్రత వైఫల్యానికి సంబంధించి ఎంత మంది పోలీసు అధికారుల పైన చర్యలు తీసుకున్నారు, పోలీసుల వైఫల్యం లేదని అంటారా, తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇటువంటి కుట్రలు పన్నుతున్నారన్నారు. విజయవాడ సిపి క్రాంతి రానా టాటా ,ఎంతమందిలో దాడి చేసిన యువకుల్ని గుర్తించ లేమని చెప్పిన, మరుసటి రోజే అమాయక యువకుల్ని తీసుకొచ్చి వేధించడం దారుణం. వాళ్ళ తల్లిదండ్రులు కి తగిన సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. దీనికి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి మూల్యం చెల్లించుకోవలసి వస్తుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు

# జిల్లాలో మొదటి రోజు మూడు నామినేషన్లు

- ఒకటి పార్లమెంట్ ఎస్సీ రెండు ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లు దాఖలు
- ఎన్నికల నియమ నిబంధన ప్రకారం నామినేషన్ పత్రాలు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందచేత
- అభ్యర్థితోపాటు నలుగురికి ప్రవేశం - పటిష్ట పోలీస్ బందోబస్తు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఏపీలో 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్ అసెంబ్లీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలు అందజేత గురువారం ప్రారంభమైంది. ప్రధానంగా తిరుపతి జిల్లాలో ఒక ఎస్సీ పార్లమెంట్ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థి జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ కు, మరో ఇద్దరిలో ఒకరు తిరుపతి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి తిరుపతి అర్బన్ తహసిల్దార్ మండల కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. మూడో వ్యక్తి చంద్రగిరి ఉమ్మడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తన నామినేషన్ పత్రాలను ఆర్డిఓ కార్యాలయంలోని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కి అందజేశారు. ఎన్నికల నియమ నిబంధనల మేరకు అభ్యర్థితో పాటు నలుగురు వ్యక్తులకు నామినేషన్ పత్రాలు అందజేసేందుకు ఎన్నికల కమిషన్ పర్మిషన్ ఇచ్చింది. నేడు రెండవ రోజు ఎంత మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేస్తారో వేచి చూద్దాం.

# నామినేషన్‌కు భారీ ర్యాలీ, ఊరేగింపు -ఎమ్మెల్యే వెంకటే గౌడ



**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని ఎద్దుల సంత వీధిలోని ఓం శక్తి అమ్మవారి దేవాలయంలో సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలమనేరు నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటే గౌడ పూజ అనంతరం నామినేషన్ దాఖలు చేసేందుకు భారీ ర్యాలీగా ముందుకు వెళ్లారు. రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సారథ్యంలో గణేష్ యాదవ్ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం వెంకటే గౌడ అశేష జన వాహినితో కలిసి అయ్యాకన్న వీధి, బజార్ వీధి, జవిళి వీధి నుండి ఎంబిటి రోడ్ మీదగా టవర్ క్లాక్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించరు.తరువాత నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ.. పలమనేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడపడంలో వెంకటే గౌడ సఫలికృతమైనందు వలనే సీఎం వైయస్ జగన్ వెంకటే గౌడకి రెండవసారి పలమనేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారు. కావున మీరందరూ ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా ఆయన కోరారు. అనంతరం పలమనేరు నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ అభ్యర్థి వెంకటే గౌడ మాట్లాడుతూ... మీ ఆశీర్వాదంతో నేడు పలమనేరు నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంజరిగిందన్నారు. మీరే నా బలం మీరేనా బలగం అందుకే మీ ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ఎన్నికల బరిలో నిలుస్తున్నానని నిండు మనసుతో పెద్దలందరూ ఆశీస్సులను అందించాలనికోరారు. యువతి యువకులు తనకు మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఆర్.వి సుభాష్ చంద్ర బోస్, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల గజేంద్ర ప్రసాద్,ఎమ్మెల్సీ భరత్, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గణేష్ యాదవ్,కృష్ణమూర్తి, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండీ సుధా, కార్పొరేషన్ చైర్మన్ పవిత్ర మురళీకృష్ణ, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, ఎస్ కే ఎస్ జాఫర్, పోకల అశోక్ కుమార్,రెడ్డప్ప, సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, చెంగారెడ్డి, జడ్పిటిసి మల్లికా రంగనాథం, కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా

- ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు



నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్‌కు అందజేస్తున్న ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు తన సతీమణి సుజాత, కుమారుడు, రాధే కన్స్ట్రక్షన్స్ అధినేత రాధే కుటుంబ సభ్యులతో కలిసి గురువారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు. హంగు, ఆర్భాటం, మంది మార్బలం లేకుండా సాధారణంగా నామినేషన్ ప్రక్రియ ముగించారు. అనంతరం దగ్గుమళ్ళ ప్రసాదరావు మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితో, చంద్రబాబు నాయకత్వంలో, అంబేద్కర్ ఆశయాలతో ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చానన్నారు. హంగులు ఆర్భాటాలు లేకుండా సాధారణంగా నామినేషన్ వేయడానికి కారణమేమిటని విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ హడావుడి, ఆర్భాటాలతో ప్రజలకు జరిగే మేలు ఏమిటో చెప్పాలని నామినేషన్ కు హడావుడి ఆర్భాటాలు చేస్తే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయా ప్రజాభిమానం ఉన్న నాయకులకు ఆడంబరాలు అవసరం లేదన్నారు. టిడిపి, జనసేన,బిజెపి జండాలు వేరైనా ఉమ్మడి అజెండా ప్రజా సంక్షేమమేనన్నారు. మెట్రోపాలిటన్ సిటీ చెన్నైకి దగ్గరగా ఉన్న చిత్తూరు పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమని పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి చిత్తూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. పార్లమెంట్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను తను గుర్తించానని సమస్యల పరిష్కారానికి తన దగ్గర ప్రణాళికలు ఉన్నాయన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఓటేసి గెలిపిస్తే అభివృద్ధిచేసి రుణం తీర్చుకుంటానన్నారు. చిత్తూరును అన్ని రంగాల్లో ముందు ఉంచి అప్పుడు ప్రజల అందరితో కలిసి జనజాతర పండగ చేసుకుంటానని సమస్యలు లేని చిత్తూరును నిర్మించడమే తన ధ్యేయమని దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.

# సత్యవేడులో మొదట రెండు నామినేషన్ల దాఖలు





**సత్యవేడు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు అసెంబ్లీ స్థానానికి తొలిరోజు రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గురువారం నోటిఫికేషన్ విడుదల చేయడంతో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమయ్యాయి. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు ప్రత్యేకంగా ఆర్ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో తొలి రోజు రెండు నామినేషన్లు బోనీ అయ్యాయి. ఇందులో భాగంగా వైఎస్ఆర్సిపి సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నూక తోటి రాజేష్ తరపున ఆయన సతీమణి చైతన్య భాను తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను నియోజవర్గ ఎన్నికల అధికారి నరసింహులు,సహాయక ఎన్నికల అధికారి రామాంజనేయులుకు అందించారు. నూక తోటి రాజేష్ పేరును సత్యవేడు పట్టణం దలవాయి అగ్రహారం చెందిన మంజుల ప్రతిపాదించారు. వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నూకతోటి రాజేష్ తిరుపతి పట్టణం ఎస్టివి నగర్ నివాసిగా ఉన్నట్టు అఫిడవిట్లో పేర్కొన్నారు.బిఏ వరకు చదువుకున్నారు. అలాగే ఇండియా కూటమి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బాలగురవం బాబు తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి నర్సింహులకు అందించారు. బాలగృహం బాబు పేరును సత్యవేడు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన తమ్ముడు భాస్కర్ ప్రతిపాదించారు. బాలగురవంబాబు ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నట్టు అఫిడవిట్లో పేర్కొనడం జరిగింది.కాగా అభ్యర్థుల నుంచి నామినేషన్ స్వీకరణకు పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక సీఐ దివాకర్ రెడ్డి, ఎస్సై వీరాంజనేయులు బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. ఏర్పాటు చేశారు. తహసిల్దార్ కార్యాలయం ప్రవేశ ద్వారం వద్దనే భారీ కేడ్లు ఏర్పాటుచేసి 100 మీటర్ల లోపు ఎవరిని అనుమతించలేదు.కేవలం నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు మరో నలుగురు మాత్రమే ఆర్ఓ కార్యాలయం లోపలికి వెళ్లడానికి అనుమతించారు.

# తిరుమల వన సంపదను కొల్లగొట్టినవారికి వైసీపీ టికెట్టా? : టీడీపీ నేత వరుణ్



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** తిరుమల వన సంపదను కొల్లగొట్టినవారికి వైసీపీ టికెట్టా? అని టీడీపీ నేత వరుణ్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరుణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ పర్వం మొదలైంది. వైసీపీ తరపున చిత్తూరు అభ్యర్థిగా రెడ్ శాండిల్ స్మగ్లర్ కి టికెట్ ఇచ్చారు. ఆ యనపై దాదాపు 17 కేసులున్నాయి. ఈయన గత కొంతకాలంగా ఎర్రచందనం స్మగ్లింగ్ లో సంపాదించిన డబ్బుతో రాజకీయ నాయకుడి ముసుగు వేసుకున్నాడు. ఇప్పుడు ప్రజాప్రతినిధి అవతారమెత్తాడు. చిత్తూరు ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు. ఇతని గత చరిత్ర పరిశీలిస్తే..పీలేరులో సెక్షన్ 379, 353 ఐపీసీ అక్రమంగా ఎర్రచందనం తరలించడం పై కేసు నమోదు అయి ఉంది. ఎర్రచందనం అక్రమ రవాణా కేసులు 15 ఉండగా, అక్రమ మద్యం సరఫరా కేసులు 2 నమోదై ఉన్నాయి. ఇలా మొత్తం 17 కేసులు ఆయనపై ఉన్నాయి. గంగాధర నెల్లూరు, కేవీపల్లి పోలీస్ స్టేషన్, చిత్తూరులో, చిత్తూరు వన్‌టౌన్‌లో, చిత్తూరు టు టౌన్ పోలీసు స్టేషన్‌లో, గుడిపాల, ఎస్ఆర్‌పురంలో, బంగారుపాళెంలో రెండు కేసులుండగా.. రెండు అక్రమ మద్యం రవాణా కేసులు న్నాయి. ఎన్నికలప్పుడు అక్రమ మద్యం రవాణా చేసిన కేసు బలంగా ఉంది. విజయానందరెడ్డికి ఎల్ఎల్‌బి అని పిలు స్తారు. ఎల్ అంటే లిక్కర్, ఎల్ అంటే లాటరీ, బి అంటే బెట్టింగ్. ఈ మూడు వ్యవహారాల్లో ఈయన దిట్ట. కాగా ఈయన చిత్తూరు ప్రజల్ని భయభ్రాంతుల్ని చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. సమాజాన్ని సర్వనాశనం చేశాడు. ఈయన ప్రజా ప్రతినిధి అవతారమెత్తి ఎమ్మెల్యే అవదామని ఎన్నికల బరిలోకి దిగుతున్నాడు. ఇందులో భాగంగానే నేడు నామినేషన్ కూడా దాఖలు చేశాడు. నీచ చరిత్ర ఉన్న ఇటువంటి వ్యక్తికి జగన్ ఎలా టికెట్ ఇచ్చాడో? చిత్తూరు ప్రజల పట్ల, ప్రజాస్వామ్యం పట్ల జగన్‌కు గౌరవం లేదు. సమాజాన్ని విచ్ఛిన్నం చేసే వ్యక్తికి టికెట్ ఎలా ఇచ్చారు? తిరుమల శేషాచల అడవుల్లో విస్తృతంగా దొరికే ఈ ఎర్రచందనం తిరుమల పుణ్యక్షేత్రానికి చెందిన సంపదను ఈ విజయానందరెడ్డి దోచుకుంటున్నాడు. కొన్ని వందల కోట్లు సొమ్ము చేసుకున్నాడు. చిన్న చిన్న స్మగ్లర్లకు ఈయన బాస్. కొన్నేళ్ల క్రితం అతన్ని అరెస్టు చేయాలని పోలీసులు ప్రయత్నిస్తే విమానం ఎక్కి ఆ విమానందిగి ఈ విమానంలో ఎక్కుతుండగా పోలీసులు అరెస్టు చేసి కొద్ది రోజులు పీలేరు జైల్లో, మరొకొన్ని రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టారు. జైలు అధికారులను ప్రలోభపెట్టేవాడు. వీఐపీలకు అందించే వైద్యం ఇతనికి ఇచ్చేలా చేసుకున్నాడు. ఇటు వంటి వ్యక్తినా మనం అసెంబ్లీకి పంపేది అని ప్రతి ఒక్కరు ఆయనను చీదరించుకుంటున్నారు. చిత్తూరు ప్రజలు ఇటు వంటి వ్యక్తిని అసెంబ్లీకి పంపరు. గంగాధర నెల్లూరులోని గ్రెనేడ్ క్వారీల ఓనర్లను కొట్టి, బెదిరించి బినామీలకు కట్టబె ట్టాడు. ఇలాంటి వ్యక్తుల కు రాజకీయ సమాధి కట్టాలి. విజ యానందరెడ్డిని ఫోర్ ట్వంటీ అని నేను అనడం లేదు. సీఐడీనే ఇతనిపై 420 కేసు నమోదు చేసింది. ఇన్ని దారుణాలు చేసి సిగ్గులేకుండా ఓట్లడు గుతున్నారు. విజ్ఞతతో ఓటేసి నవసమాజ స్థాపనకోసం, ఆర్థిక, సామాజిక పురోగతికి పాటుపడే వ్యక్తులనే ఎన్నుకుందామని వరుణ్ సూచించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# మాటలు చెప్పం.. అభివృద్ధి చేసి చూపిస్తాం





**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :**-మావి మాటలు గారడి కావు, ఓట్లు వేసుకున్నాక గెలుచుకుని ఐదేళ్లు కనిపించకపోయే వారము కాము నేడు చెప్పిందే.. గెలిచాక చేసి చూపిస్తాను నన్ను నమ్మండి మీ విలువైన ఓట్లు వేసి గెలిపించండి అంటూ సులూరుపేట ఉమ్మడి పార్టీల అభ్యర్థిని డాక్టర్ నెలవల విజయశ్రీ ఓటర్లను కోరారు. గురువారం ఆమె దొరవారిసత్రం మండల పరిధిలోని లింగం పాడు, తల్లంపాడు, మోదుగులపాలెం గ్రామాల్లోప్రచారం చేపట్టారు. మాజీ మంత్రి పరసా వెంకట రత్నం, తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎంపీపీ ఇట్టికుంట రత్నయ్య ఆ గ్రామ

## ఉమ్మడి అభ్యర్థిని నెలవల విజయశ్రీ

పంచాయితీ పార్టీ ముఖ్యులకు ఘన స్వాగతం పలికారు, ముందుగా లింగం పాడులో అభ్యర్థి విజయశ్రీ కేక్ కోసి ప్రచారం ప్రారంభించారు. బాబు రావాలి.. అభివృద్ధి జరగాలంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. పరస వెంకటరత్నం డాక్టర్ నెలవల విజయశ్రీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని రాబోవు రోజుల్లో మనం గ్రామాభివృద్ధి చూడాలని తెలుగుదేశం పార్టీని బలపరచాలనిఆయన కోరారు.ఈ కార్యక్రమంలోపార్టీ నాయకులు మాజీ ఎంపీపీ ఇట్లగుంట రత్నయ్య, మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జకరయ్య, వంకా సుధాకర్ యాదవ్, సగిలాల రమణయ్య యాదవ్, రవి నాయుడు, రవీంద్ర నాయుడు, ప్రసాద్ నాయుడు,మహిళ ప్రధాన కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్ బుద్ధ విజయలక్ష్మి ప్రమీల అభిమానులు ఓటర్లు హాజరయ్యారు

## బాలల హక్కులు, పిల్లల హక్కుల కోసం నిరంతరం కృషి - ప్రజా ధ్వని సంస్థ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలో ప్రజా ధ్వని సంస్థ స్వచ్ఛంద సంస్థలను, ప్రజా సంఘాలను సమన్వయపరిచి పిల్లలు హ క్కుల కొరకు పనిచేస్తుంది. ఈ సంస్థ ఆద్వర్యంలో సామాజిక చైతన్య వేదిక వివిద రాజకీయ పార్టీలకు చెందిన ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులను కలిసి పిల్లలు సమస్యలను గురించి తెలిపి, వాటిని పరి ష్కరించవలసిందిగా కోరారు, చైల్డ్ రైట్స్ ఎలక్షన్ మేనిఫెస్టో ను ఇవ్వడం జరిగింది, పిల్లల సమస్యల యినటువంటి ప్రతి పాఠశాలకు ఇద్దరు టీచర్లు, సరైన మౌలిక వసతులు, ఫ్రీ బస్ పాస్ లు, పిల్లల ందరూ బడిలోనే ఉండి వారి చదువును కొనసాగించి, చిన్నతనంలో హింసకు, పనికి దూరంగా ఉండేలా చేయడం, పిల్లలు శారీరకంగా బలంగా ఉండడానికి ట్రైనింగ్లు, వీటితో పాటు పిల్లలను లైంగిక వే దింపుల నుండి కాపాడడం, నాణ్యమైన చదువును అందించడం, అ మ్మాయిలకు స్యానిటరి నాప్కిన్లు ఫ్రీగా ఇవ్వడం మొదలైన వాటి గురించి వివరించి పరిష్కరించవలసిందిగా కోరడం జరిగింది, పి వి సి ఆర్ ఆద్వర్యంలో శ్రీకాళహస్తీ ఎం. ఎల్. ఎ. ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థులైన బియ్యపు మధుసూదన్ రెడ్డిని , బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కలిసి పిల్లల సమస్యల గురించి తెలియజేసి ప రిష్కరించవలెనని కోరడం జరిగింది. ప్రజాప్రతినిదులు కూడా సానుకూలంగా స్పందించి అదికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో సామాజిక చైతన్య వేదిక ప్రతినిదులు ప్రభాకర్, శిరీష, రామ చంద్ర, సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.ద

## 206 మద్యం బాటలు స్వాధీనం



**కార్వేటినగరం, మేజర్న్యూస్:**కార్వేటినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆద్వర్యములో కార్వేటినగర్ ఎస్సై ఆవుల వెంకట కృష్ణ మరియు వారి సిబ్బంది. కార్వేటినగరం మం డలం, కొల్లాగుంట గ్రామంలోని ఎం ఎల్ ఎస్ కూల్ డ్రింక్స్ షాప్ యజమాని అయిన కొల్లాగుంట గ్రామానికి చెందిన లవ కుమార్, వయస్సు. 46 సం. తండ్రి కుప్పారెడ్డి, అను అతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మద్యం బాటిళ్ళను అక్రమంగా నిలువ వుంచుకొని, వాటిని తన స్వలాభం కోసం అధిక ధరలకు అమ్ముతున్నాడని, వారికి వచ్చిన సమాచారం మేరకు సదరు లవకుమార్ తన కూల్ షాపు వెనుకల దాచిన 206 వాటి మొత్తం విలువ సుమారు 34,050/- వుంటుంది. సదరు ముద్దాయిని అరెస్ట్ చేసి రేమాండ్ కు తరలించడమైనది.

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు శిక్ష పడటం దళితుల విజయం

### కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరి ఈశ్వరయ్య



**గంగవరం మేజర్ న్యూస్**

శిరోముండనం కేసులో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు శిక్ష పడటం దళితుల విజయ ంగా భావిస్తున్నామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అ న్నూరి ఈశ్వరయ్య ఓ ప్రకటనలో తెలిపారు. 28 సంవత్సరాల క్రితం తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం మండలం వెంకటాయపాలెం ఐదుగురు దళితులును చిత్రహింసలు గురిచేసి ఇద్దరి యువకులకు శిరోమండలం చేసిన సంఘటనలో విశాఖ ప్రత్యేక ఎస్సీ ఎస్టీ జిల్లా కోర్టు జడ్జి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తుల తోపాటు తొమ్మిది మందికి 18 నెలలు జైలు శిక్షతోపాటు రెండు లక్షల 40 వేల రూపాయలు జరిమానా విధించడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరి ఈశ్వరయ్య ఒక ప్రకటనలో బాధితులకు అభినందనలు తెలియజేశారు. 28 ఏళ్ల క్రితం జరిగిన ఈ దారుణమైన సంఘ టను ఖండిస్తూ ప్రముఖ పౌర హక్కుల ఉద్యమనేత ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయవాది బొ జ్జా తారకం ఈ కేసుకు సంబంధించి పూర్తిగా అధ్య యనం చేసి ఆనాడు ఎమ్మెల్యేగా ఉండిన తోట త్రిమూ ర్తులు కి 6 నెలలు బెయిలు రానివ్వకుండా కేసును నడి పించి ముద్దాయిల అందరికీ ఈవేళ శిక్ష పడడంలో బొజ్జా తారకం ప్రధానంగా న్యాయ పోరాటం ద్వారా నే ఈవేళ తోట త్రిమూర్తులు వీరితోపాటు ఎనిమిది మం దికి శిక్షలు పడడం యావత్ దళిత జాతి గర్వించదగిన విషయంగా ఆయన తెలియజేశారు. ఇటీవల కాకినా డకు చెందిన డ్రైవర్ వీది సుబ్రహ్మణ్యాన్ని అతి దారు ణంగా చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు కూడా యావజ్జీవిత కారాగార శిక్ష పడక తప్ప దని ఈ సందర్భంగా అన్నూరి ఈశ్వరయ్య గుర్తు చేశా రు..

## జీడి నెల్లూరుకు రెండు నామినేషన్లు



**వెదురుకుప్పం, మేజర్న్యూస్:**గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో గురువారం రెండు నామినేషన్లు అందినట్లు ఆర్ ఓ వెంకట శివ తెలిపారు. గురువారం సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్లు స్వీకరణ మొదలు కావడంతో టిడిపి తరఫున మాజీ ఎమ్మెల్యే ఆర్ గాంధీ, స్వతంత్ర అభ్యర్థిగా పద్మనాభం నామినేషన్లు అందించినట్లు అర్వో తెలిపారు.



## శాసనసభకు 25 వరకు నామినేషన్లకు గడువు - ఆర్వో రవి శంకర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:**తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ సాధారణ ఎన్నికలు-2024కు గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా ఈ నెల 25వ తేదీ వరకు నామినేషన్లు దరఖాస్తు చేసుకోవచ్చని శ్రీకాళహస్తి రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఆర్వో రవిశంకర్ రెడ్డి గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి విడుదలైన గెజిట్ నోటిఫికేషన్ ఫారం-1 గురుంచి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు సమయమిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థి వెంట నలుగురు ప్రతిపాదకులకు మాత్రమే ఆర్వో కార్యాలయంలోకి అనుమతి ఉంటుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10 వేలు చొప్పున నామినేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. గురువారం విడుదలైన భారత ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ ఫారం-1 అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రదర్శిస్తున్నట్లు తెలియజేశారు. 26వ తేదీన స్క్రూటినీ, అదే రోజు నుంచి 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. 29వ తేదీ సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. మే 13న ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే ప్రతి అభ్యర్థి అఫడవిట్ వివరాలను ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల బరిలో నిలిచే ప్రతి అభ్యర్థి(ఎమ్మెల్యే) ఎన్నికల ఖర్చు రూ.60 లక్షలకు మించి ఉండరాదని సూచించారు.

## 20 వతేదీ శనివారం నామినేషన్, వైయస్సార్ పార్టీ శ్రేణులు హాజరుకండి

### శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వాదాలతో ఈ నెల 20 20 వతేదీ శనివారం ఉదయం 09 గ.లకు శ్రీరామ నగర్ కాలనీ, విజయ గణపతి స్వామి ఆలయం నుండి ర్యాలీగా వెళ్లి 2024 సార్వత్రిక ఎన్నికలకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నాను అని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కనుక శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ విచ్చేసి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. నామినేషన్ ర్యాలీ కార్యక్రమంశ్రీరామ్ నగర్ కాలనీ విజయ గణపతి స్వామి గుడి, అగ్రహారం కూడలి పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్, రామసేతు వంతెన(బ్రిడ్జ్) బియ్యపు కృష్ణారెడ్డి మండపం, పెండ్లి మండపం, బేరివారి మండపం, గాలిగోపురం జల వినాయక స్వామి కూడలి పొన్నాలమ్మ గుడి వరకు జరుగును. కనుక వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరుకావాలని కోరారు.

## వైభవంగా గురుదక్షిణ మూర్తి అభిషేకం

### దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం సందర్భంగా శ్రీ మేధా గురు దక్షిణామూర్తి స్వామికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో శ్రీకాళహ స్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, పాలక మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు, దేవస్థానం అధికారులు, దేవస్థానం ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# నెలబల్లి విలేజ్ క్లినిక్‌ను కేంద్ర పరిశీలక బృందం తనిఖీ





**దొరవారిసత్రం మేజర్‌న్యూస్ :**-దొరవారిసత్రం పి,హెచ్,సి పరిధిలోని నెలబల్లి వైయస్సార్ విలేజ్ క్లినిక్ ను గురువారం నేషనల్ క్వాలిటీ అస్సు రెన్స్ స్టాండర్డ్స్ సెంట్రల్ టీం అధికారులు డాక్టర్ ప్రసాద్ సోమనాథ్ బండారి, డాక్టర్ ఇంద్రదీప్ దాస్ లు విలేజ్ హెల్త్ క్లినిక్ అమలు అవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలతీరును, విలేజ్ క్లినిక్ లో ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలను గురించి, అవి ఎంత మాత్రం రోగులకు అందుతున్నాయనే దానిపై ఈ బృందం తనిఖీ నిర్వహించింది. విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్వాహకురాలు ఎం ఎల్ హెచ్ పీ ల ద్వారా రోగులకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు. ఏ ఆరోగ్య పథకాల గురించి తెలియజేస్తున్నారు, వారికి చేయుచున్న పలు రకాల పరీక్షలు, అందిస్తున్న ఔషధాలు గురించి ఆరా తీస్తూ సంబంధిత అన్ని రకాల రికార్డులనుపరిశీలించారు. విలేజ్ హెల్త్ క్లినిక్ లో రోగులకు సౌకర్యాలు, ఉపయోగిస్తున్న పలు చిన్నపాటి యంత్రాలను వాటి పనితీరును పరిశీలించారు. ఏఎన్ఎం, ఆశ కార్యకర్తల విధి నిర్వహణలో వారు అందిస్తున్న ఆరోగ్య సేవలు గురించి ఆరా తీస్తూ, అన్ని రకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పలు ప్రశ్నలు అడిగారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఆరోగ్య పథకాల పనితీరు మదింపు వేశారు. ఇంకా వైద్య సేవలు మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్క్యాస్ కోఆర్డినేటర్ శ్రావ్య, పీహెచ్సీ డాక్టర్స్ చైతన్య, చంద్రకళ, సి హెచ్ ఓ సంపూర్ణమ్మ, పి హెచ్ ఎన్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్స్ గోపికిరణ్, మైథిలి, ఎం ఎల్ హెచ్ పీ లు, ఏఎన్ఎంలు,హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు హాజరయ్యారు.

## అనుపల్లి లో ఊపందుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

### బీ బోడి రెడ్డి నిరంజన్ రెడ్డి..



**రామచంద్రపురం,మేజర్ న్యూస్ ...**రామచంద్రపురం మండలంలోని అనుప్పల్లి పంచాయతీలో గల , అనుప్పల్లి, అనుప్పల్లి హరిజనవాడ, నెమలగుంటపల్లి గ్రామాలలో నాలుగవ రోజు వైఎస్ఆర్సిపి యువ నాయకులు బోడి రెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేగా గెలిపించాల్సినదిగా కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతోనే మీ మోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామస్తులతో మెమకమై బోడి రెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలకు పట్టం కట్టాలని, మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న మోహిత్ రెడ్డిని మే 13న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి చంద్రగిరి ఎమ్మెల్యే గా ఆదరించాలని కోరారు. పంచాయతీలోని గ్రామస్తుల ప్రజలు గడప గడపకు తిరుగుతూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు డివిజనల్ అధ్యక్షులు తాతి రెడ్డి వెంకటరెడ్డి, అనుపల్లి పంచాయతీ మాజీ అధ్యక్షులు ఎద్దుల దొరస్వామి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ నెంబర్ దేవరాజు రెడ్డి, వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు త్రిపురాంతకం రెడ్డి, ఎద్దుల రాజారెడ్డి, ఎద్దుల రవి రెడ్డి, బండి చెంగారెడ్డి, బోడి రెడ్డి రఘునాథ్ రెడ్డి, బోడి రెడ్డి ఈశ్వర్ రెడ్డి, చెంగారెడ్డి, లోకనాథ్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ ఇద్దరు మృతి





**ఎస్ ఆర్ పురం మేజర్ న్యూస్:** రెండు బైకులు ఒకదానికొకటి ఢీకొని ఇద్దరు ఇద్దరు మృతి చెందిన సంఘటన గంగాధర నెల్లూరు మండలం నెల్లపల్లిలో జరిగింది స్థానికుల కథనం మేరకు ఎదురెదురుగా రెండు బైకులు డి కొట్టడంతో ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్టకు చెందిన గణేష్ (20) గంగాధర్ నెల్లూరు మండలం వరదరాజపురం గ్రామానికి చెందిన చిన్నపరెడ్డి(50) అక్కడికక్కడే మృతి చెందారు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## నేడు మంత్రి ఆర్కే రోజా నామినేషన్



**పుత్తూరు, మేజర్ న్యూస్:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంత్రి ఆ ర్కే రోజా శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 9.00 గంటలకు పుదుపేట అగర వినాయక స్వామి ఆలయం నుంచి నాయకులు కార్యకర్తల తో కలిసి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు మంత్రి కార్యాలయం నుంచి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## టిడిపిలో చేరిన వైసీపీ నాయకుడు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని కానూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కొండూరు యోగేశ్వర రాజు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలంలోని ఓ వైసీపీ నాయకుడు తెలుగుదేశం పార్టీలో చేరుతున్న వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు మండిపడ్డారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో శాంతియుతంగా ఎన్నికలు జరిగే దానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. సూళ్లూరుపేట నియోజకవర్గం లో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెలవల విజయ్ శ్రీ ని అధ్యధిక మెజారిటీ తో గెలిపించె విధంగా ప్రతి ఒ క్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. మండల అధ్యక్షులు సంచి కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి దేవా రెడ్డి నాగేంద్రప్రసాద్ రెడ్డి, నాయకులు దామెర ప్ర సాద్ నాయుడు,గాలిరమేష్‌నాయుడు పాల్గొ న్నారు.

## దొంగే దొంగ...దొంగ.. అన్నట్టుంది కూటమి తీరు

### కుట్రతో పెట్రేగే కూటమికి రాజకీయ సమాధి తప్పదు ...వైఎస్ఆర్సీపీ యువజన విభాగం నేతలు హెచ్చరిక



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**ఆర్థిక దోపిడీ అలవాటు పడి పదవులను అడ్డుపెట్టుకుని అవకాశవాద రాజకీయాలతో రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ చేస్తున్న విమర్శలు చూస్తే దొంగే దొంగ... దొంగ అని అన్న విధంగా ఉందని వైఎస్ఆర్సీపీ యువజన విభాగం నేతలు ఎద్దేవా చేశారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు మీడియా సమావేశంలో వైఎస్ఆర్సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆరే. అజయ్ కుమార్, పనుపులేటి సురేష్ కూటమి నేతలు దుర్మార్గపు విమర్శలను ఎండగడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం ప్రజల్ని ముస్కాకొట్టడం చంద్రబాబు, పవన క్కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎలాంటి దళార వ్యవస్థకు తావులేకుండా ప్రజలకు సంక్షేమ ఫలాలను నేరుగా అందించి ప్రజల గుండెల్లో స్థానం పొందిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డికే దక్కిందన్నారు. అలాంటి మంచి నాయకుడును టార్గెట్ చేసి కక్ష్య సాధింపు చర్యలతో బాబు, పవన్ చేసే విమర్శలు ప్రజలు నమ్మరన్న సత్యాన్ని గుర్తించాలన్నారు. గతంలో 800 కుపైగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టో హామీలను బుట్టతాఖలు చేసి దగా చేసిన నీచపు చరిత్ర చంద్రబాబుదన్నారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజా కష్టాలు తెలుసుకుని నవరత్నాలను ప్రతి ఇంటికి అందించి. ప్రజా సంక్షేమ సారథిగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్రెడ్డి ఖ్యాతి గడించారన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నికార్సుగా అమలు చేసిన ధైర్యంతో నేడు ప్రజా క్షేత్రంలో జగనన్న నిలిచారన్నారు. ఎన్నికల సందర్భంగా అడుగడుగునా అబద్దపు మాటలతో ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కూటమి అజెండా జగన్ మోహన్రెడ్డిని దూషించడమే తప్ప ప్రజల గురించి ప్రస్తావన చేయని కుట్రదారులు బాబు, పవన్ అని తెలిపారు. తమ అధికారం కోసం జగనన్నపై దాడికి సైతం జరిలిగించడం. దుర్మార్గమన్నారు. కూటమి కుట్ర దాడి ఘటనపై వేగం పుంజుకుందని, దాడికి కుట్రదారులు, పాత్రధారులు టీడీపీ లోలో అని ఇప్పటికే బహిర్గతమైందని తెలిపారు. అన్నా క్యాంటీన్లు తీసి వేయడమే దాడికి కారణమని టీడీపీ నేత బోండా ఉమా చెప్పడం చూస్తే దాడి విషయం ఆయనకు ముందే ఎలా తెలుసు అని ప్రశ్నించారు. నమ్మిన ప్రజస్వా పట్టేట ముంచి, పదవి కోసం వెన్నుపోటు రాజకీయాలు నడిపే చంద్రబాబు, ఫ్యాకేజీ కోసం రాజకీయాలు చేసి పవన్ కల్యాణ్ జనం మేలు ఎంచక నిత్యం వంచనతో మరో సారి దోచుకునేందుకు కుట్రతో పెట్రేగే దుష్ట కూ ప్రజా క్షేత్రంలో రాజకీయ సమాధి తప్పదని, ప్రజాక్షేత్రంలో మీ దుష్ట పాచకులు పారే రోజుల పోయాయన్నారు. వైఎస్ఆర్సీపీ యువజన విభాగం నేతలు కార్తీక్, నీరజ్యాదవ్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## పట్టణంలో వైకాపా నుంచి టిడిపిలోకి భారీగా వలసలు



**పలమనేరు మేజర్ న్యూస్...** స్థానిక పట్టణానికి చెందిన పలువురు వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతుండడంతో ఆ పార్టీలోకి పలువురు భారీగా వలస బాట పట్టారు. ఆ మేరకు గురువారం పట్టణంలోని 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మాజీ వార్డు మెంబరు సుధాకర్, 15వ వార్డు వైకాపా ఇంచార్జ్ సత్య గంగమ్మ గుడి వైస్ చైర్మన్ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కే. కృష్ణమూర్తి లతో పాటు టెంపో ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.జి ఎస్. జగదీష్, రెడ్డప్ప, పట్టినాయుడు లతో పాటు వారి అనుచరులు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. అదే విధంగా అంబేద్కర్ నగర్ కు చెందిన పలువురు యువత టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పార్టీలోకి ఘన స్వాగతం తెలియజేసి పార్టీ కండువాలు వేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ఆర్.వి బాలాజీ, కుట్టి, గిరిబాబు, ఖాజా, సుబ్రహ్మణ్యం గౌడు, నాగరాజు, చిన్నీ, బి.ఆర్.సి కుమార్, కృష్ణమూర్తి గౌడు, మదన్, శ్రీధర్.భాస్కర్ యాదవ్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.ఆకట్టుకున్న సుధాకర్ డైలాగ్ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ సుధాకర్ చెప్పిన ఎన్టీఆర్ డైలాగ్ అందరినీ ఆకట్టుకుంది. ఐదు నిమిషాల డైలాగ్ ను అనర్గళంగా చెప్పడంతో అందరూ చప్పట్లతో ఆయనను అభినందించారు.

## పలమనేరు మాజీ ఎంపీపీ సహా పలువురు పార్టీలో చేరిక



**పలమనేరు, మేజర్‌న్యూస్ ...**పలమనేరు మండలం మాజీ ఎంపీపీ రంగయ్య నాయుడు తోపాటు పలువురు వైకాపా నుంచి మాజీ మంత్రి సమక్షంలో టిడిపిలో చేరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రంగయ్య నాయుడుతో పాటు మండలానికి చెందిన జగదీష్, మోహన్, సుబ్రహ్మణ్యం, మణికంఠ, షణ్ముగం,బాలాజీ, థామస్, పౌల్ రాజ్, రాజు, కుమార్, ప్రవీణ్, శశి కుమార్ తదితరులు పార్టీలో చేరినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వారికి కండువా వేసి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, యూత్ అధ్యక్షులు వెంకట ముని రెడ్డి, కవీంద్ర నాయుడు, ఆనంద నాయుడు, పూర్ణచంద్ర నాయుడు, రఘునాథ్ రెడ్డి, అనిల్,మురళీ మెహన్, నాగరాజు,సుధాకర్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి

**కోట,మేజర్ న్యూస్ ....**వచ్చేనెల 13వ తేదీ జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో కూటమి అభ్యర్థులు గూడూరు టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్, తిరుపతి పార్లమెంటు బిజెపి అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావును గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, టిడిపి జిల్లా కార్యదర్శి తోపిల్లి రాధాకృష్ణారెడ్డి కోరారు. గురువారం కోట పట్టణంలో వారి గెలుపుకి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుకున్న అంతమందికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగులైన పట్టభద్రులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ అధ్యక్షుడు కందల బాలకృష్ణ యాదవ్, కోట బిట్ 3 ఎంపీటీసీ శంషుద్దీన్, బిట్ 1 ఎంపీటీసీ దారా సురేష్ ,తెలుగు మహిళా నాయకురాలు పోలమ్మ, షేక్ బాబు ,నాయబ్ రసూల్, ముసునూరు వంశీ, తల్లం శ్రీనివాసులు ,తదితరులు పాల్గొన్నారు..



# నెరబైలు పంచాయతీలో టీడీపీ ఖాళీ

**- వైసీపీలో 20 కుటుంబాలు చేరిక**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** యర్రావారిపాలెం మండలం నెరబైలు పంచాయతీ పరిధిలోని చింతకాయల హరిజనవాడలో టిడిపి ఖాళీ అయింది. గురువారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు వైసిపి కండువాలు కప్పుకున్నారు. ఈ కుటుంబాల చేరికతో చింతకాయల హరిజనవాడలో మొత్తం 70 కుటుంబాలు వైసిపి మద్దతుగా నిలిచాయి. పల్లెల ప్రగతికి కృషి చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెంట తాము పయనిస్తామని తెలియజేశారు. మా పట్ల, వైసిపి పాలన పట్ల ఎంతో నమ్మకంతో పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానంటూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హామీ ఇచ్చారు. వైసిపిలో చేరిన వారిలో గంటా నారాయణ, నాగేంద్రబాబు, రెడ్డప్ప, చిరంజీవి, నాగులయ్య, సుబ్బయ్య, మణి, చిట్టిబాబు, ఎం. సుబ్బయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పంచాయతీ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగార్జున, తలకోన బోర్డ్ మెంబర్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్‌లో టాపర్స్‌కు నగదు ప్రోత్సాహం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి నందు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, శంకరయ్య విచ్చేసి అభినందనలు తెలియజేశారు. ఇటీవల ఇంటర్మీడియట్ ఫలితాలు రావడం అందరికీ తెలిసిన విషయమే అయితే మన మండలంలోనే కాదు జిల్లా స్థాయిలోనే ఉత్తీర్ణత శాతంలో జిల్లా పరిషత్ స్కూల్ ప్లస్ విద్యార్థులు ప్రథమ స్థానంలో రావడం చాలా ఆనందదాయకమని జగన్మోహన్ రెడ్డి తెలియజేశారు. అదేవిధంగా యుటిఎఫ్ నాయకులు శంకరయ్య ప్రసంగిస్తూ ప్రథమ స్థానంలో నిలిచిన రజనీకి రూ.1116, ద్వితీయ స్థానంలో నిలిచిన అమృతాకు రూ.516లను ప్రోత్సాహక బహుమతిగా మండల యుటిఎఫ్ తరపున అందజేయడం జరిగినది. అదేవిధంగా మండల యూటీఎఫ్ నాయకులు జగన్మోహన్ రెడ్డి రెండవ సంవత్సరములో కూడా ప్రథమ స్థానం వచ్చిన వారికి 10116 రూపాయలను తన వ్యక్తిగతంగా ఇస్తానని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి ప్రసంగిస్తూ జిల్లాస్థాయిలోనే ప్రథమ స్థానం రావడం చాలా సంతోషదాయకమని ఈ విజయం కళాశాల అధ్యాపకులదేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసన్ అమర్నాథ్ రెడ్డి సోమశేఖర్ రమణప్ప,సుదర్శన్, రాజన్న, విజయలక్ష్మి, సుధాకర్, ఈశ్వర్,మురళి పాల్గొన్నారు.

# జగన్ తోనే పేదల సంక్షేమం



**కోట, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాజకీయాలకి అతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని కోట పంచాయతీ లో గూడూరు నియోజకవర్గ వైయస్సార్సీపి అభ్యర్థి మేరీగా మురళీధర్ కుమారుడు రేవంత్ చక్రవర్తితో కలిసి గురువారం భారీ సంఖ్యలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా నార్త్ గిరిజన కాలనీ నుంచి ప్రచారం ప్రారంభించగా.. కోట దళితవాడ, పల్లగుంట, మహా లక్ష్మమ్మ గుడి, కరణాల వీధి మీదుగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, మేరీగా రేవంత్ చక్రవర్తిలకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మరొకసారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని కోరారు. గూడూరు ఎమ్మెల్యేగా మేరిగా మురళీధర్ ను తిరుపతి ఎంపీ అభ్యర్థిగా మద్దెల గురుమూర్తికి అవకాశం ఇస్తే కోటను సమస్యలు లేని పట్టణంగా తీర్చుదిద్దుతానని హామీ ఇచ్చారు. గడచిన ఐదు సంవత్సరాలలో జరిగిన సంక్షేమం అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎన్నికలు వచ్చినప్పుడే కొంతమంది నాయకులు ప్రజల వద్దకు వస్తుంటారని అటువంటి వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ, మాజీ సర్పంచ్ పద్మమ్మ, ఎంపీటీసీ ఎస్.కె మొబిన్ భాష, వైసీపీ నాయకులు సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచ్ గాది భాస్కర్ ,హరీష్, పేర్నాటి కిరణ్ వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపదను సృష్టించి సంపదను పంచిపెట్టే సత్తా గలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు

**కుప్పం, మేజర్ న్యూస్:** జగన్ రెడ్డి ఒక్కొక్కరి మీద 2 లక్షల 10 వేల రూపాయల అప్పు పెట్టారని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. గురువారం కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా. కౌన్సిలర్ జాకీర్ ఆధ్వర్యంలో 18 వ వార్డు నందు ఆయనతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం ప్రజల విశ్వాసం నమ్మకం కేవలం చంద్రబాబు నాయుడుపై తప్ప ఎవరిపైనా లేదన్నారు.కుప్పం ప్రజలు ఎప్పుడు ఎప్పుడు వైసిపి ఫ్యాన్ రెక్కలు ఇరగ్గొట్టాలని ఎదురుచూస్తున్నారు అన్నారు.ఎవరి నోట విన్నా కూడా లక్ష మెజార్టీతో చంద్రబాబు నాయుడుని గెలిపించుకుంటామని చెబుతున్నారని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పుడు ఏపీ అప్పు 3 లక్షల 14 వేల కోట్లు.జగన్ ఒక్కడే ఐదేళ్ళలో సుమారు 10 లక్షల కోట్ల అప్పు చేసారు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు కట్టలేదు. రోడ్లు వేయలేదు. రాజధాని కట్టలేదు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేదు. మరి ఇంత అప్పుచేసి తెచ్చిన డబ్బు ఏమైంది? ఈ నెల అప్పు దొరక్క పోవడం వల్లే పింఛన్లు ఆలస్యం అయ్యాయి.జగన్ మళ్ళీ వస్తే... పథకాలు ఇవ్వడానికి డబ్బులు ఉండవు. పథకాలు ఆగిపోతాయి.రాష్ట్రానికి అప్పులు పెరిగితే ప్రజలకు పేదరికం పెరిగినట్టే. మళ్ళీ మేమే కట్టాలి కదా. పన్నులు, రేట్లు పెరిగిపోతాయి.చంద్రబాబు వస్తే ఆయనని చూసి పరిశ్రమలు వస్తాయి. ఉద్యోగాలు వస్తాయి. ప్రాజెక్టులు కడతాడు. ఆదాయం పెరుగుతుంది. చంద్రబాబు వస్తే అప్పులు ఎక్కువ చేయరు.అభివృద్ధి చేస్తారు.. అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉమర్ జాలు నాయుడు ముజీబ్ గీత కోకిల కర్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యాన్ గుర్తుకు ఓటేసి బియ్యపు మధుసూదన్ రెడ్డిని గెలిపించండి

**- వైసిపి మహిళా నేతలు బియ్యపు వాణి రెడ్డి, బియ్యపు పవిత్ర రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం కొత్తవీరపురం పంచాయతీలో గురువారం జగనన్న చేసిన అభివృధి,సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియచేస్తూ ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణీ రెడ్డి, వారి కుమార్తె పవిత్ర రెడ్డి బియ్యపు వచ్చారు నిర్వహించారు. ముందుగా శ్రీవాణీ రెడ్డికి శ్రీపవిత్ర రెడ్డికి ఏర్పేడు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మన జగనన్న ప్రతి ఒక్క సంక్షేమ పథకం మహిళల కాతలోనే వేస్తున్నారు, అక్కచెళ్ళమలకు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతలు రుణాలు మాఫీ చేశారు,మహిళల రక్షణ కోసం దిశ చట్టాన్ని తీస్కొనివచారు, మహిళల అభివృధి కోసం పాటుపడిన జగనన్నకు ఓట్ ఓసి ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకోవాలని అన్నారు.ఇప్పుడు ఎనికలు అన్నగా ప్రతి ఒక్క పార్టీ వాలు ప్రజల వద్దకు వచ్చి మీకు ఎ సమస్య ఉన్న పరిష్కారిస్తమని కపట ప్రేమ చూపిస్తున్నారు,ఈ నాలుగు సంవత్సరాలు అదే నాయకులు ఏమైపోయారు మీరు అందరూ ఒక్కసారి ఆలోచించవలసిందుగా కోరుచున్నాను అని అన్నారు.గెలిచినప్పటి నుంచి మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి నిరంతరం ప్రజాసేవలోనే ఉంటూ ప్రజలకి సేవ చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల ఇంఛార్జి కిషోర్ రెడ్డి, మండల అధ్యక్షులు రమణయ్య యాదవ్,వైస్ ఎంపిపి శ్రీనివాసులు యాదవ్,సింగిల్ విండో ఛైర్మన్ జనార్దన్ యాదవ్,కో ఆప్షన్ మెంబర్ బత్తి సెట్టి,నాగార్జున రెడ్డి,ప్రభు, ఎక్స్ సర్పంచ్ మురగయ్య,నరేష్ ,ముని రెడ్డి ,చిన్న,మురుగన్,నరేష్,సురేష్,ప్రభాకర్,సుధ,ఆనంద్, వెంకటయ్య,చంద్రయ,బాతయ్య,సుబ్రమణ్యం, దొర,సుబ్బ రెడ్డి,గోపి, వర్మ, ఈశ్వరయ్య, గురవ రెడ్డి,విష్ణు,సాయి,లోకేష్,వీరరాఘవరెడ్డి జయముని, పెంచలయ్య, అశోక్, సుధాకర్, మల్లీ, కేశవరెడ్డి ,శివయ్య,కమలాకర్ రెడ్డి, ఎల్లయ్య,లోకనాథం, భాస్కర్,యుగంధర్, గాలి గుణశేఖర్ నాయుడు, మోహన ప్రియ, ప్రభాకర్ రెడ్డి,రాజేంద్ర ,ప్రభాకర్ రెడ్డి ,చంగల్ రాయులు, చంద్రశేఖర్ రెడ్డి, రామయ్య చారి,మని రాజు, కుమార్ ఆచారి,జిపి యాదవ్,సాయి,కరీముల్లా,శేఖర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# 22 న అమరనాథ రెడ్డి నామినేషన్

**- జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు**

**పలమనేరు మేజర్ న్యూస్:** ఈనెల 22వ తేదీన పలమనేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్. అమరనాథరెడ్డి తన నామినేషన్ ను దాఖలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీలో గురువారం ఆయన మీడియా సమావేశంలో పాల్గొని వివరాలను వెల్లడించారు. 22వ తారీఖు ఉదయం 10 గంటలకు స్థానిక ఓం శక్తి ఆలయం వద్ద పూజల నిర్వహించి ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఓం శక్తి ఆలయం వద్ద నుంచి అయ్యాకన్నా వీధి, బజార్ వీధి, జవిలివీధి మీదుగా ర్యాలీ నిర్వహించి స్థానిక వి.వి. మహల్ వద్ద కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు, యువత, మహిళలు,అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు,నాయకులు, కార్యకర్తలు లతో పాటు జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# వేటగాళ్ల విద్యుత్ తీగలకు అతిపెద్ద గజరాజు బలి

**గంగవరం మేజర్ న్యూస్:** ఏనుగులు ఇతర జంతువులను ఇలా వేటాడి చంపడం వణ్యమృగ పరిరక్షణచట్టం పరిధిలోకి తేబడినప్పటికీ, లెక్కచేయని కొంతమంది ఇలా జంతువులను వేటాడడం వాటిని చంపడానికి ఉపయోగించే, విద్యుత్తు వంటి స్థితిలో చనిపోతున్నాయి, ఆ ఏరియాలో కాపలా కాస్తున్న బీటు అధికారులు సెక్షన్ ఆఫీసర్లు మరి క్రాకర్స్ కూడా ఉంటారు వారుఏమి చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి, నేడు ఆరోపణల మధ్య సాగిన ఘటనపై ప్రత్యేక కథనం. చిత్తూరుజిల్లా పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం, కల్లుపల్లి పంచాయతీ,బూడిదపల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్య కు చెందిన రైతు పొలములో గుర్తు తెలియని వ్యక్తులు అడవి పందులు, జింకల ను వేటాడి జంతువులను చంపడానికి ఉద్దేశ్యపూర్వకంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలలో చిక్కుకొని ఆ విద్యుత్తు తీగలు తగిలి సుమారు 20 సంవత్సరాల వయస్సు గల మగ ఏనుగు మృతిచెందింది. దీనిపై జిల్లా డీఎఫ్ఓ మరియు పలమనేరు పారెస్ట్ రేంజర్, గంగవరం అర్బన్ సీఐ చిన్న గోవిందు ఈ సంఘటన పై విచారిస్తున్నారు.



# అపస్ నారాయణవనం మండల శాఖ ఎన్నిక ఏకగ్రీవం



**పుత్తూరు, మేజర్ న్యూస్ :** నారాయణవరం జడ్పీహెచ్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన మండల కార్య నిర్వాహక సమావేశంలో మండల అధ్యక్షులుగా ఆర్కె తుంబురు నందు పనిచేయుచున్న షణ్ముఖ మొదలిని, ఎంపీపీఎస్ కసింమిట్ట నందు పనిచేయుచున్న ఎస్ రాజేంద్రన్ ని ప్రధాన కార్యదర్శి గా గురువారం ఎన్నుకున్నారు. తదుపరి మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం మండల మహిళా కార్యదర్శిగా భువనేశ్వరి కోశాధికారిగా బాలాజీ గారిని మండల ఉపాధ్యక్షురాలుగా వనజని కన్వీనర్ గా ఏ జ్యోతిని ఎం టీ ఎస్ కన్వీనర్ గా టి రమేష్ నీ క్రీడా కన్వీనర్ గా రాజాని మండల కార్యవర్గ సభ్యులుగా ఎమ్మార్ దేవీ లక్ష్మి, ఎస్ విజయలక్ష్మి, బి చెంచమ్మ , టి హేమావతి ఆర్. ఇందుమతి, ఎ. గిరిను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి జిల్లా అధ్యక్షులు శ్రీ టి నాగరాజు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఓ పి ఎస్ విధానాన్ని తమ మేనిఫెస్టోలో పెట్టి అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం దేశభక్తి, సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థుల్లో పెంపొందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగరాజు దొరస్వామి జిల్లా ఉపాధ్యక్షులు తేజ మూర్తి, జిల్లా కౌశల్ కన్వీనర్ శ్రీ డి ధనంజయలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన పులివర్తి నాని



**చంద్రగిరి మేజర్ న్యూస్...** చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాని బుధవారం మధ్యాహ్నం తిరుపతి ఆర్డిఓ కార్యాలయంలో తన నామినేషన్ దాఖలు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పులివర్తి నాని అధిష్టానం ప్రకటించింది. ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో, కార్యకర్తలకు ముఖ్య నాయకులకు ఎటువంటి సమాచారం లేకుండా ఎమ్మెల్యే అభ్యర్థి నాని తన కుటుంబ సభ్యులు, ముఖ్య నాయకులతో కలిసి రెండు వాహనాలు ఆర్డీవో కార్యాలయం కెళ్ళి సాదాసీదాగా తన నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసే రోజున 2019వ సంవత్సరమున పాకాల మండలం పులివర్తి వారి పల్లి నుంచి భారీ ర్యాలీగా వచ్చి చంద్రగిరి నాగాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తిరుపతి ఆర్ డి ఓ ఆఫీస్ లో భారీ కార్యకర్తలు నడుమ తన నామినేషన్ దాఖలు చేశారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రస్తుతం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. తన భార్య పులివర్తి సుధా రెడ్డి, ఇతర ముఖ్యులతో కలిసి ఆయన ఆర్డిఓ కార్యాలయం కెళ్ళి నామినేషన్ ఆర్డీవోకు సమర్పించారు. ఒక సెట్టు నామినేషన్ను అందించారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం తిరుపతి రూరల్ మండలంలో ప్రచారం నిర్వహించారు. నామినేషన్ సమర్పించిన వారిలో తిరుపతి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.